

కూసుమంచి సభలో ప్రసంగిస్తున్న పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి (వార్త 2లో)




# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

సోమవారం । 20 । నవంబర్ । 2023 । పేజీలు : 12


## వెంకట్రావ్ గెలుపుతోనే భద్రాచలం అభివృద్ధి



- రోడ్ షోలో మంత్రి కేటీఆర్
- తండ్రి బాటలో తనయుడు
- దర్శనానికి రాకుండానే పట్టణంలో పర్యటన
- అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**భద్రాచలం, నవంబర్ 19 ( మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకటరమణ గెలిపిస్తే ఇక్కడ అభివృద్ధి చెందుతుందని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఆదివారం నాడు భద్రాచలం పట్టణ కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. రైతులకు సాగు, తాగునీరు. గిరిజలకు పోడు హక్కు పత్రాలు అందించమని తెలిపారు. తెల్లం వెంకట్రావ్‌ను గెలిపిస్తే వెంకటాపురం, చర్ల మండలాల్లో జూనియర్ కాలేజీ లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముందుగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం దర్శనం ఉంటుందని స్థానిక నాయకులు చెప్పినప్పటికీ, షెడ్యూల్ ప్రకారం కేటీఆర్ ప్రోగ్రాం ఉదయం 2లో..

## వనమాను గెలిపించండి



- గిరిజనేతరులకు పోడు పట్టాలిస్తాం
- అంబ సత్రం భూముల సమస్య పరిష్కరిస్తాం
- 1/70 సమస్య పరిష్కారానికి ఏదో ఒక దారి వెతుకుతాం
- సింగరేణిని మోడీ మింగేయాలని చూస్తున్నారు
- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీలు సింగరేణి కోసం ఏనాడూ మాట్లాడలేదు
- సింగరేణి కార్మికులకు 711 కోట్ల బోనస్ ఇచ్చిన ఘనత కేసీఆర్ ది
- కొత్తగూడెం రోడ్ షోలో మంత్రి కేటీఆర్

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 19 (మనంప్రతినిధి):** రాజకీయ చాణిక్యుడు వనమా వెంకటేశ్వరరావు ఈ వయసులో కూడా నియోజకవర్గ అభివృద్ధి తో పాటు నియోజకవర్గ ప్రజల సంక్షేమంపైనే ఆయన తపన అని అటువంటి పెద్దాయనను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కెటిఆర్ కోరారు. బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్. కొత్తగూడెం బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ ఆదివారం కొత్తగూడెం రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్ బజార్ సెంటర్లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కొత్తగూడానికే కీలక పాత్ర అని అందుకే తనకు కొత్తగూడెం పై ఎంతగానో ప్రేమ ఉందని అన్నారు. అదే స్ఫూర్తితో ఉద్యమంలా ఉవ్వెత్తున ఎగిసిపడుతూ ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి వనమాను అసెంబ్లీకి పంపించాలని కోరారు. కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా కొన్ని సమస్యలు పరిష్కారం కావాల్సి ఉందని ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు కేటీఆర్. గిరిజనేతరులకు సైతం ఎన్నికల అనంతరం పోడు పట్టాలు ఇస్తామని, అంబసత్రం భూముల సమస్యలను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా 1/70 యాక్ట్ సమస్య పరిష్కారానికి కూడా ఏదో ఒక పరిష్కారాన్ని వెతుకుతామన్నారు. సింగరేణి సంస్థను 2లో..

## ఖమ్మం అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

- మంత్రి పువ్వాడకు మాజీ మంత్రి తుమ్మల సవాల్
- ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరిస్తా
- ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో తుమ్మల వెల్లడి



**ఖమ్మం, నవంబర్ 19(మనం బ్యూరో):** ఖమ్మం అభివృద్ధిపై చర్యకు సిద్ధమా అని మంత్రి పువ్వాడకు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సవాల్ విసిరారు. ఆదివారం మధ్యాహ్నం ఖమ్మం పట్టణంలోని త్రీ టౌన్ ప్రాంతంలోని వాసవి గార్డెన్లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో తుమ్మల పాల్గొని మాట్లాడారు. అధికార అహంకారం తో ఆర్య వైశ్యులను బెదిరిస్తూన్నారని, నలభై ఏళ్ల రాజకీయ జీవితం లో ఆర్య వైశ్యులు నాకు మద్దతు గా నిలిచారని పేర్కొన్నారు. ఆర్య వైశ్యుల ఆత్మ గౌరవం తెలియని వారు విర్రవీగుతున్నారని, కాంగ్రెస్ లో చేరిన కార్పొరేటర్ ను చంపేస్తామని బెదిరించారని ఆరోపించారు. ఖమ్మం చరిత్రలో ఏనాడైనా ఇలాంటి అరాచకం చూసామా అని ప్రశ్నించారు. ఖమ్మం లో అభివృద్ధి పై చర్చకు వచ్చే దమ్ముందా అంటూ సవాల్ విసిరారు. ప్రకాశ్ నగర్ బ్రిడ్జి, బై పాస్ బ్రిడ్జి, మార్కెట్ నిర్మాణం, ఆర్వోబీ, హాస్పిటల్స్ నిర్మాణం చేసిన చరిత్ర నాదన్నారు. గోళ్ళపాడు ఛానల్ కాంట్రాక్టర్ ను బెదిరించి 70 కోట్ల పని 170 కోట్ల కు పెంచి సొంత కంపెనీతో దోచుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారం లోకి రాగానే ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరిస్తానని తెలిపారు. అరాచకం, అవినీతి, అక్రమ కేసులు లేని ప్రశాంతమైన ఖమ్మం కోసం కాంగ్రెస్ పార్టీ నే గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిలక్ , మధుతో పాటు పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతి కోసమే పని చేశా

**మీ ప్రేమ చూర గొన్న కాబట్టే నన్ను రెండు సార్లు గెలిపించారు**

**దళితుల ఆత్మీయ సమావేశంలో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ**



**ఖమ్మం, నవంబర్ 19(మనం న్యూస్):** ఖమ్మంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన కాలమంతా దళితుల అభ్యున్నతి కోసమే పని చేశానని ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఆదివారం ఖమ్మం నగర దళితుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ మాట్లాడుతూ..మీ ఆశీర్వాదంతో ఇక్కడ గెలిచిన నాటి నుండి బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పని చేశానని అన్నారు. నేను అంబేడ్కర్ వాదిని.. కాబట్టే మీ ప్రేమను చురగోన్న అని అన్నారు. ఖమ్మం జడ్పీ సెంటర్ లో చిన్న విగ్రహం స్థానంలో అంబేడ్కర్ 14 అడుగుల కాంస్య విగ్రహాన్ని అక్కడ ప్రతిష్టించి అభివృద్ధి చేశానని, నాకు ఎవరు చెప్పలేదు... నా సొంతంగా నేనే పూనుకొని జెడ్పీ సెంటర్ ను అంబేడ్కర్ సెంటర్ గా నామకరణం చేయడం జరిగిన విషయం గుర్తు చేశారు. నేను జవాబుదారీగా ఉంటా అని, మీ కోసం మీ సంక్షేమం కోసం పని చేస్తున్నా.. ఇప్పటి వరకు నేను అత్యధిక పనులు చేసిన వారిలో అధికంగా పేదలే ఉన్నారని అన్నారు.అజయ్ అన్న మీ వాడు.. మీ బిడ్డ.. నన్ను ఆదరించండి. మీ చుట్టూ తిరికే బిడ్డకు అండగా నిలవాలి.. ఎవరో బయట నుండి వచ్చిన వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి.. నేను ఇక్కడే ఉంటా.. కాంగ్రెస్ అభ్యర్థి రాత్రి అయితే సత్తుపల్లి పోతాడు. అలాంటి నాయకుడు మనకు అవసరమా అని అన్నారు. బిఆర్ అంబేడ్కర్ స్ఫూర్తి తో సమ సమాజ స్థాపన కోసం కేసీఅర్ దళిత జాతి ఉద్ధరణ కోసం దేశంలోనే ఎక్కడా లేని విధంగా దళిత బందు అనే అద్భుత పథకానికి రూపకల్పన 2లో..

## నిరంకుశ పాలనకు, ఇందిరమ్మ

# రాజ్యానికి జరుగుతున్న యుద్ధం

### తెచ్చుకున్న తెలంగాణలో భోగాన్ని అనుభవిస్తున్న కేసీఆర్ కుటుంబం

### మన కష్టాలు తీరాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలి

### ఎన్నికల ప్రచారంలో పొంగులేటి శ్రీనివాస్ రెడి

**కూసుమంచి, నవంబర్ 19(మనం న్యూస్):** నిరంకుశ పాలనకు ఇందిరమ్మ రాజ్యానికి జరుగుతున్న యుద్ధమని కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం, రాజుపేట, రాజుపేట బజార్,తాళ్లగడ్డ తండా, ఈశ్వరామాదారం, మద్దివారిగూడెం,మండడి నరసయ్య గూడెం, మంగలి తండా, బికారి తండా, భగత్ వీడు, సోమ్లా తండా, సీతల తండా, పాలేరు, భోజ్య తండా, నాన్ తండా గ్రామాల్లో పొంగులేటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెచ్చుకున్న తెలంగాణ రాష్టంలో బోగాన్ని అనుభవిస్తుంది కెసిఆర్ కుటుంబమేనన్నారు. రాష్టాన్ని, ప్రజల సొమ్మును దోచుకొమని ఇవ్వలేదు కెసిఆర్ కి అన్నారు. మీరందరు బచ్చాగాళ్ళు కాంగ్రెస్ పార్టీ వచ్చి 150 సంవత్సరాలు అవన్నీ మర్చిపోయి కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్తాయి మీది కాదని విమర్శించారు. కట్టక కట్టక ఒక ప్రాజెక్ట్ కడితే ఒకటి కుంగిపోయింది, మరొకటి నెర్రెలు ఇచ్చింది, ఎందుకు కెసిఆర్‌ను కేంద్రం అరెస్ట్ చేయలేదు, బీఆర్ఎస్ కు బిజెపికి ఉన్న లాలూచి ఏంటి లక్ష కోట్లల్లో మీకు వాటా ఇచ్చారా? అని ప్రశ్నించారు. మన కష్టాలు తీరాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని, ఇందిరమ్మ రాజ్యం వచ్చిన వెంటనే నియోజకవర్గంలో యాదవ సోదరులు అప్పులు తెచ్చి డీడీలు కట్టిన యాదవులకు ఇంతవరకు గొర్రెలు పంపిణీ చేయలేదని, 43 వేల రూపాయల డీడీలు రెండు సంవత్సరాల క్రితం కట్టి మోసపోయిన యాదవ సోదరులందరికి మొదటి పనిగా వీళ్ళ ముక్కు పిండి, కట్టిన డబ్బులకు గొర్రెలు అందజేస్తామని మీ శీనన్నగా భరోసా ఇస్తున్నానని పేర్కొన్నారు. అదేవిధంగా గ్యాస్ సిలిండర్ 500 కె ఇస్తామని, ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం లోనే భర్తీ చేస్తామని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కాదని మాయమాటలు నమ్మి కలవకుండా చంద్రశేఖర్ రావుకు రెండుసార్లు అధికారం ఇచ్చారు కానీ దళిత బంధు దళితులకు మూడెకరాల భూమి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లాంటి వాగ్దానాలు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన కేసీఆర్ వాటిని నిరబెట్టుకోలేదన్నారు. కల్వకుంట్ల కుటుంబంలో మాత్రం ఆరు రాజకీయ ఉద్యోగాలు వచ్చాయి తప్ప యువతకు ఒక్క ఉద్యోగం రాలేదని, యువతని రైతులను మహిళలను గిరిజలను మోసం చేశారని, కెసిఆర్ మోసం చేయనివారు ఎవరు లేరని, తెలంగాణ ప్రజలను మోసం చేసి మూడోసారి ముఖ్యమంత్రి కావాలని పగటి కలలు కంటున్నారని తెలిపారు. సిపిఐ పార్టీకూడా 119 నియోజకవర్గాల్లో మాకు మద్దతిస్తుందని ,షర్మిల స్వచ్ఛందంగా కేసీఆర్ పాలన రావద్దని కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికారని షర్మిల కు కాంగ్రెస్ పార్టీ తరపున తన తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 30 జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మీ శ్రీనన్న గుర్తు హస్తం గుర్తు పై ఓటేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ ఆయన వెంట పీసీసీ నాయకులు రాయల నాగేశ్వరావు, జిల్లా నాయకురాలు స్వర్ణ కుమారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, సీపీఐ నాయకులు మల్లేష్ కూసుమంచి ఎంపీటీసి మాదాసు ఉపేందర్ రావు, ఈశ్వరమాదారం సర్పంచ్ ఎర్రబోలు సూర్యానారాయణ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు బజ్జూరి వెంకట్ రెడ్డి, మంకేనా వాసు,బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, నాగిరెడ్డి రమేష్ రెడ్డి,జూకూరి గోపాల్ రావు,యడవల్లి ముత్తయ్య,పిర్యానాయక్ హఫీజ్ వుద్దీన్,అంజి రెడ్డి,వీరారెడ్డి కందుల కృష్ణా,మోదుగు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఉధృతంగా సిపియం ప్రచారం

**చర్ల, నవంబర్ 19: (మనం న్యూస్ )** బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు చర్ల మండల ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు చేసింది శూన్యమేనని సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య పేర్కొన్నారు.చర్ల మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యల్లో ఏ ఒక్క సమస్య నైనా పరిష్కారం చేశారా పరిష్కారం చేస్తే బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సిపిఎం ప్రశ్నించింది. కోరేగడ్డ నిర్వాసితులకు నష్టపరిహారం కోసం పోరాటం చేసిన పార్టీ సిపిఎం ఒక్కటేనని గుర్తు చేశారు. గోదావరి వరద బాధితుల కోసం సిపిఎం మాత్రమే పోరాటం చేస్తుంద న్నారు. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని నిలదీయడంలో నియోజకవర్గానికి నిధులు సాధించటంలో పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. చర్ల మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను డాక్టర్లను,వైద్య సిబ్బందిని నియమించలేద న్నారు. సిపిఎం పార్టీ నిరంతరం ప్రజల కోసం పనిచేస్తుందని, ఈ ఎన్నికల్లో అభ్యర్థిని గెలిపించాలని కోరారు. పూసుగుప్ప,వద్దిపేట, ఉంజు పల్లి,సత్యనారాయణపురం, కలివేరు,చర్ల, సుబ్బంపేట, కత్తి గూడెం, జిపి పల్లి,చింతకుంట, ఆనంద కాలనీ తదితర గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి, మండల కార్యదర్శి కారం నరేష్, జిల్లా మండల నాయకులు రేపాకుల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు దొడ్డి హరినాధ వర్మ, మచ్చ రామారావు,పొడుపుగంటి సమ్మక్క, పామర్రు బాలాజీ, పూసుకుప్ప మాజీ సర్పంచ్ రామకృష్ణ, సత్యనారాయణపురం మాజీ సర్పంచ్ తాటి సరోజినీ,మాజీ ఎంపీటీసీ సోంది నారాయణ పాల్గొన్నారు



## వాడ వాడలో 'హస్తం'కే మద్దతు

**అన్నపురెడ్డిపల్లి నవంబర్ 19 (మనం న్యూస్) :** అన్నపురెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, సీనియర్ నాయకులు పర్స వెంకట్, బాణావత్ భీముడు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్ర ప్రధాన సెంటర్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జారే ఆదినారాయణ మాట్లాడుతూ... నేను ప్రజల మనిషిని నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో అన్ని మండలాల ప్రజల అభివృద్ధికి పాటుపడతానని ఆయన అన్నారు. అనంతరం అన్నపురెడ్డిపల్లి, తొట్టి పంపు, వెంకటాపురం, పెంట్లం, నామవరం, రాజాపురం, జానకిపురం, ఎర్రగుంట, కొండాయిగూడెం, కట్టుగూడెం, అబ్బుగూడెం, మర్రిగూడెం, బుచ్చన్నగూడెం గ్రామాల్లో ఆదివారం జారే ఆదినారాయణ తోపాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎలు గ్రామాల్లో మహిళలు ఘనంగా మంగళ హారతులు పట్టి, పూల దండలు, పూల వర్షంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడా పద్మ, అశ్వారావుపేట టిడిపి ఇన్ చార్జ్ స్వామి దొర, అన్నపురెడ్డిపల్లి టిడిపి మండల అధ్యక్షులు పానుగంటి రామారావు, వేముల రమణ ,మరకాల లక్ష్మారెడ్డి,దుబాకుల రాము,వీరబోయిన నాగేశ్వరరావు, నాగరత్నం బాబు, సవలం కృష్ణ, రాజా పార్టీ కార్యకర్తలు, అబ్బుగూడెం వార్డ్ మెంబర్లు పోతిని చిన్నవీరమ్మ ,కొంగల మానస, ముఖ్య నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## వెంకట్రావ్ గెలుపుతో భద్రాచలం అభివృద్ధి

**(మొదటి పేజీ తరువాయి)**

11 గంటలకు మొదలవ్వాలి. 1: 15 నిమిషాలకు సారపాక లోని ఐటిసి లోని హెలికాప్టర్ గ్రౌండ్ వద్ద దిగి నేరుగా అంబేద్కర్ లో ఏర్పాటుచేసిన రోషోలో పాల్గొన్నారు.

**తండ్రి బాటలోనే .....తనయుడు**

దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచల సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో స్వామివారి దర్శనాన్ని వచ్చేందుకు కల్వకుంట్ల కుటుంబం వెనకడుగు వేస్తోంది. ఆదివారం భద్రాచల పట్టణంలో కేటీ రామారావు పర్యటన జరిగిన విషయం విధితమే. భద్రాద్రి పట్టణంలోని పలు ప్రధాన రహదారుల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన కేటీఆర్ కు భద్రాద్రి కి వచ్చి ఆ రామయ్యను దర్శించుకునే తీరిక లేదని ప్రజలు ,రామభక్తులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. కెసిఆర్ కుటుంబం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దర్శనాన్ని చేసుకొనే ముందుగానే 'మనం దినపత్రిక' స్పష్టం చేసింది .అందులో భాగంగానే సెప్టెంబర్ 29న తండ్రి బాటలోనే తనయుడు అని వార్తకథనం కూడా వెలువరించింది. ఒకవైపు భద్రాద్రి ఆలయ అభివృద్ధికి తమ పార్టీ కట్టుబడి ఉందని ప్రకటనలు విడుదల చేస్తూనే మరోవైపు భద్రాద్రి కి వచ్చి రాములొరిని దర్శించకపోవడం ఏంటని రామభక్తులు వాపోతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ముఖ్యమంత్రి హోదాలో తన తండ్రి కెసిఆర్ అవలంబిస్తున్న తీరుని తనయుడు కేటీఆర్ కూడా అవలంబిస్తున్నారని ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా కేటీఆర్ పర్యటనలో భాగంగా అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్లో భద్రాద్రి ఆలయ అభివృద్ధిపై ప్రస్తావించడం కోసమెరుపు. ఈ కార్యక్రమాల్లో ఎంపీ కవిత ,ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు ఎమ్మెల్సీ తాతా మధు,తాండ్ర వెంకటరమణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వనమాను గెలిపించండి...

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రధాని నరేంద్ర మోడీ మింగేయాలని చూస్తున్నారని, సంస్థను ప్రైవేటుపరం చేసేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సింగరేణిని కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు కుట్ర చేస్తున్నప్పటికీ పార్లమెంట్ లొ రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ ఎంపీలు ఎవరు నోరు మెదపడం లేదని అన్నారు. అటువంటి బిజెపి కాంగ్రెస్ లకు ఓటేస్తే సింగరేణి నిర్వీర్యం చేస్తారని విషయాన్ని సింగరేణి కార్మికులతో పాటు కార్మిక కుటుంబాలు గుర్తించాలన్నారు. సంస్థ అభివృద్ధికి సహకరిస్తున్న ఏకైక వ్యక్తి సిఎం కేసీఆర్ అని కెసిఆర్ తోనే సంస్థ మనుగడ ఉంధని ఉన్నారు. సింగరేణి కార్మికులకు711 కోట్ల రూపాయలను దసరా, దీపావళి బోనస్ గా ఇవ్వడంతో పాటు లాబాల్లో 34 శాతం వాటా ఇచ్చిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాకముందు,తెలంగాణ వచ్చాక కేసీఆర్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో ప్రజలందరికీ తెలుసునని ఓట్లను నోట్లతో కొనుగోలు చేసేందుకు కార్పొరేట్ శక్తులు డబ్బుల మూటలతో వస్తున్నారని వారి మాయమాటల్లో పడద్దని ఓటర్లకు సూచించారు. కెసిఆర్ పాలనలో కరెంటు సమస్య లేదని తాగునీటికి ఎక్కడ ఇబ్బంది రాలేదని, సాగునీటి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ఇంటింటికి అమలు చేస్తున్న ఘనత కెసిఆర్ ది అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న సి ఆర్ తోనే రాష్ట్ర మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. దళిత బంధు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, బిసి బందు కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అన్ని చాగాలంటే రాష్ట్రంలో కేసీఆర్ తో పాటు గూడెంలో వనమాను గెలిపించాలని పిలుపునిచ్చారు. కేటీఆర్ రాకను పురస్కరించుకొని నియోజకవర్గ నలుమూలల నుంచి వేలాదిమంది గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వాయిద్యాలు గిరిజన నృత్యాలు టపాసులు పేలుస్తూ కేటీఆర్ కు ఘన స్వాగతం పలికారు. భారీ క్రేన్ ద్వారా టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు కేటీఆర్ కు గజమాలవేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బి ఆర్ ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు తో పాటు ఎంపీలు నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణ, జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మున్సిపల్ ఛైర్మన్ కాపు సీతాలక్ష్మి, బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి జేవిఎస్ చౌదరి తదితరులు పాల్గొన్నారు

## దళితుల అభ్యున్నతి కోసమే పని చేశా

**(మొదటి పేజీ తరువాయి)**

చేసి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నారని అన్నారు. వారి పై ఉన్న ప్రేమ అభిమానంతో 125 అడుగుల విగ్రహాన్ని సెక్రటేరియట్ పక్కనే నిర్మించి నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టిన ఘనత కేసీఅర్‌కే సాధ్యమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకంగా 1001 స్కూల్స్ పెట్టీ ప్రతి విద్యార్థి పై లక్షా ఇరవై ఐదు వేలు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నారని అన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో దళిత బందు పెట్టాలని సీఎం కేసీఅర్‌కి విజ్ఞప్తి చేసి మరి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఖమ్మంలోని అంబేద్కర్ భవనం అభివృద్ధి, ఆధునీకరణ కోసం కేటిఆర్ ఇచ్చిన రూ.100 కోట్ల నిధుల నుండి రూ.కోటి రూపాయలు ఇప్పటికే కేటాయించినట్లు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. నాకు కులం లేదు.. మతం లేదు.. ప్రజలే నా కులమని, ఈ ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. నగరంలోని 4వ డివిజన్ నుండి బీజేపీ నుండి కృష్ణవేణి, బాబురావు, మాజీ కౌన్సిలర్ కుక్కల రాములు, మనోహర్, చంద్ర శేఖర్ రావుతో 100 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పువ్వాడ అజయ్ కుమార్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. నాయకుడు విజయ్ కలాం అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చెరుకుపల్లి రాంబాబు, కంచర్ల దయాకర్, బుర్రి వినయ్ కుమార్, కుక్కల రాములు, కుక్కల కృష్ణ, బాబు రావు, మంద విజయ్, పెనుగూరి నాగేశ్వర రావు, మాచర్ల రామకృష్ణ, శ్రీను, దాసరి చంద్రశేఖర్, అద్దంకి శ్రీను, రంజిత్, వీరన్న, కొత్తూరు ఉపేందర్, దుడ్డేల్లి సైదులు, కుక్కల రామకృష్ణ, దాసరి తిరుపయ్య, కుక్కల జనకిరాములు తదితరులు ఉన్నారు.

# అద్భుతమని గొప్పలు చెప్పుకున్న కాళేశ్వరం పై నోరు విప్పని కేసీఆర్

**ప్రజల సంపదను దోపిడీ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో వేయడానికి ప్రజలు రెడీ**
**మిషన్ భగీరథ పథకం పూర్తిగా అవినీతిమయం**
**ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన సంక్షేమాలను కోత కోసిన బిఆర్ఎస్**
**ఆడబిడ్డ పెళ్లికి లక్ష కట్నం, తులం బంగారం ఇస్తాం**
**బోనకల్ ఎన్నికల ప్రచారంలో సీఎల్పీ నేత భట్టి**
**భట్టి ఎన్నికల ప్రచారానికి ఏపీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీ సంఘీభావం**



**మధిర,నవంబర్19(మనం న్యూస్) :** ప్రపంచంలోనే కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని అద్భుతంగా నిర్మించామని గొప్పలు చెప్పుకున్న కేసీఆర్ కుంగుబాటుపై ఎందుకు మాట్లాడటం లేదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రశ్నించారు. ఆదివారం మధిర నియోజకవర్గం బోనకల్ మండలం సీతాపురం, పెద్ద వీరవెల్లి, జానకిపురం, చిన్న బీరవెల్లి, నారాయణపురం, రావినూతల, గార్లపాడు, రామాపురం గ్రామాల్లో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ఆంధ్రప్రదేశ్ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీ హాజరై సంఘీభావం ప్రకటించి భట్టి విక్రమార్కను గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భట్టి విక్రమార్క పర్యటించిన గ్రామాల్లో అడుగడుగున ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులతో వెల్కమ్ చెప్పి వీర తిలకం దిద్ది విజయభవాంటూ దీవించారు. పెద్ద ఎత్తున కదిలి వచ్చిన జనాలతో ఆయా గ్రామాలు జన సంద్రంగా మారాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు ఉద్దేశించి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడారు. నోరు తెరిస్తే అద్భుత ప్రాజెక్ట్ అని గొప్పలు చెప్పుకున్న కాలేశ్వరం కుంగుబాటుపై కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు ఇప్పుడు నోరు విప్పకపోవడం సిగ్గుచేటు అన్నారు. కాళేశ్వరం నిర్మాణం పేరిట లక్ష కోట్లు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన దోపిడీ అధికారంలోకి రాగానే కక్కిస్తామన్నారు. మేడిగడ్డ మాదిరిగానే అన్నారం సుందిళ్ల ప్రాజెక్టులు కుంగిపోతున్నాయని నీళ్లను నింపడానికి ఆ ప్రాజెక్టులు పనికిరావని జాతీయ సేఫ్టీ అధికారులు తేల్చి చెప్పారని దానిపై ఎందుకు విచారణకు కేసిఆర్ సిద్ధం కావడం లేదని నిలదీశారు. మిషన్ భగీరథ పేరిట బిఆర్ఎస్ పాలకులు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, ఈ పథకం కోసం ఖర్చు చేసిన 50 వేల కోట్లు బిఆర్ఎస్ పాలకుల జేబుల్లోకి వెళ్ళాయని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో పడేసి ప్రజల ప్రభుత్వం తెచ్చుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు. పది సంవత్సరాలుగా తెలంగాణ సంపదను టిఆర్ఎస్ పాలకులు దోపిడీ చేసినందునే ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన సంక్షేమాలకు సైతం కోత పెట్టారని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇంట్లో ఉన్న ఇద్దరికి పింఛన్ ఇస్తే.. ధనిక రాష్ట్రంలో ఒకరికి కోత కోసి ఒకరికి మాత్రం ఇస్తూ సంక్షేమంలో నెంబర్ వన్ అని చెప్పుకోవడానికి సిగ్గుండాలి అన్నారు. డ్రిప్ ఇరిగేషన్, పాలిహౌస్, కూరగాయల పందిరిలో సాగు తోటలకు ప్రోత్సాహకంగా కాంగ్రెస్ ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ ఇవ్వగా బిఆర్ఎస్ ప్రభుత్వం కోత విధించిందన్నారు. 9రకాల నిత్యవసర వస్తువులను టిఆర్ఎస్ ప్రభుత్వం ఎత్తివేసి రేషన్ దుకాణాలను బియ్యం దుకాణాలుగా మార్చిన ఘనతను దక్కించుకుందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇండ్లను ఎత్తివేసిన దుర్మార్గపు ప్రభుత్వాన్ని దంచుదాం, దించుదాం, ప్రజల సంపద ప్రజలకు పంచుదాం అని ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ కు పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధమయ్యారని వెల్లడించారు కాంగ్రెస్ ను గెలిపించుకుంటే ఆడపిల్ల పెళ్లికి లక్షా రూపాయలు, తులం బంగారం కానుకగా ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విద్యా, వైద్యంపరిశ్రమలు, రోడ్లు, గ్రామాల్లో ఇంటర్నల్ రోడ్స్, మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు.

**ప్రతిపక్ష నేతగా కేసీఆర్ గుండెల్లో వణుకు పుట్టించిన నేత భట్టి**

**కేసీఆర్ వెన్నులో వణుకు పుట్టించిన ఆరు గ్యారంటీలు**

**లిక్కర్ కేసులో కవితను ఎందుకు అరెస్టు చేయలేదు**

**కాంగ్రెస్ ను ఓడించడానికి బిజెపి బిఆర్ఎస్ ఎంఐఎం కుట్ర**

**భట్టి ఎన్నికల ప్రచారంలో ఏపీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీ**

రాష్ట్ర ప్రతిపక్ష నేతగా ప్రజల గొంతుకగా కేసీఆర్ గుండెల్లో వణుకు పుట్టించిన నేత భట్టి విక్రమార్క ఎన్నికల్లో గెలవడం తెలంగాణ రాష్ట్రానికి అత్యంత అవసరమని ఆంధ్రప్రదేశ్ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీ అన్నారు. ప్రకటించిన ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్యమైనందున కేసీఆర్ వెన్నులో వణుకు పుట్టిస్తుందన్నారు. బిఆర్ఎస్ అవినీతి అక్రమాలు, బిజెపి మతోన్మాదం, ఎంఐఎం అవకాశవాద రాజకీయాలపై సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అలుపెరుగని పోరాటం చేసే శక్తిని ఇచ్చిన మధిర ప్రజలు ఎన్నికల్లో నాలుగో సారి ఆశీర్వదిస్తే కాబోయే ప్రభుత్వ ఏర్పాట్లు దిక్సూచిగా నిలుస్తాడని వివరించారు. తెలంగాణ వచ్చిన ప్రజలు బాగుపడలేదని, కేసీఆర్ కుటుంబ సభ్యులు మాత్రమే బాగుపడ్డారని విమర్శించారు.

తెలంగాణ వస్తే ప్రజలకు ఏమి రాకున్నా కెసిఆర్ కు వెయ్యి ఎకరాలు, కేటీఆర్ కు 400 ఎకరాలు, కవితమ్మకు వంద ఎకరాల ఫామ్ హౌస్ లు వచ్చాయని దుయ్యబట్టారు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో అందర్నీ అరెస్టు చేసిన బిజెపి ప్రభుత్వం కేసీఆర్ కూతురు కవితను ఎందుకు అరెస్టు చేయలేదని నిలదీశారు. లిక్కర్ కుంభకోణంలో కవితమ్మ అరెస్టు కాకుండా కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను కేసీఆర్ మేనేజ్ చేస్తున్నాడని చెప్పారు. బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎంలు కలిసి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా కుట్రలు చేస్తున్నాయని, ఈ కుట్రలను ప్రజాస్వామికవాదులు తిప్పి కొట్టాలని కోరారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్, కవిత, అసుదుద్దీన్ ఓవైసీలకు మీడియా వంత పాడుతున్నదని, కాంగ్రెస్ గాలి రాష్ట్రంలో ప్రభంజనంలా వీస్తున్న మీడియాలో చూపించకుండా బిఆర్ఎస్ పాలకులు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. కర్ణాటక, మధ్యప్రదేశ్, చత్తీస్గడ్ కాంగ్రెస్ ప్రభుత్వాలు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నారని, తెలంగాణలో కూడా ఇస్తామని చెప్పారు. సామాజిక రాజకీయ ఆర్థిక ప్రయోజనాలు అందరికీ అందాలని రాహుల్ గాంధీ కులగణన జరగాలని కోరుతున్నారని తెలిపారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలని, రాహుల్ ఈ దేశానికి ప్రధాని కావాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజలు గర్వించే విధంగా భట్టి విక్రమార్కను అత్యధిక మెజార్టీతో మధిర ప్రజలు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



# వన భోజన మహోత్సవాలకు హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు

**- ఆర్యవైశ్య, పద్మశాలీ వన సమారాధన కార్యక్రమాల్లో పాల్గొన్న లింగాల కమల్ రాజు**





**మధిర,నవంబర్19(మనం న్యూస్):** మధిర మండలంలోని ఆత్కూర్ గ్రామంలో అబ్బూరి వారి మామిడి తోట నందు ఆదివారం ఆర్యవైశ్య, పద్మశాలి వన సమారాధన మహోత్సవం నిర్వహించారు. ఈ వన సమారాధన కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ మధుర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు హాజరయ్యారు. ఆర్యవైశ్య మరియు పద్మశాలీల వన మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన వారికి శుభాకాంక్షలు తెలిపి వారిని ఉద్దేశించి ప్రసంగించారు. భవిష్యత్తులో ఆర్యవైశ్య పద్మశాలీలకు అండగా ఉంటానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాటును పరిశీలించిన అధికారులు, నాయకులు








**మధిర,నవంబర్19(మనం న్యూస్):** మధిర అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు విజయాన్ని కాంక్షిస్తూ రేపు మధిర పట్టణం లో జరగనున్న కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ విచ్చేయు సందర్భంగా ఏర్పాటు చేస్తున్న ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను సిసిఎస్ ఏసిపి రవి, సిఐ వసంత కుమార్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నాయకులు మొండితోక జయకర్, కరివేద సుధాకర్, రంగి శెట్టి కోటేశ్వరరావు, కొఠారి రాఘవరావు, శ్రీనివాసరావు ఆదివారం పరిశీలించారు.

# దాచాపురంలో రక్తదానం శిబిరం విజయవంతం

**వైరా, నవంబర్ 19(మనం న్యూస్ ):** మార్పు స్వచ్ఛంద సంస్థ వైరా ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం ఆదివారం వైరా మండలం దాచాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. దాచాపురం గ్రామంలోని 20 మంది యువకులు స్వచ్ఛందంగా తరలి వచ్చి రక్త దానం చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రక్తం లభించక తలసేమియా పిల్లలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలు పోతాయని, రక్త దానం ప్రాణ దానంతో సమానమని, ప్రజలు విరివిగా రక్తం దానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని కోరారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి బాలకోటారెడ్డి, వేల్పుల జయరాజు, మదుపల్లి




వెంకట్, మదుపల్లి వేణు, మాగంటి సునీల్, శీలం చిన్నా రెడ్డి, గరిడేపల్లి సతీష్, తిరుమలరావు, అనూష, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవ కురుమలు కేసీఆర్ మాయమాటలు నమ్మి మళ్ళీ మోసపోవద్దు

## – డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కార్పొరేటర్ దొడ్డ నగేష్ యాదవ్

**ఖమ్మం :** తెలంగాణ ఏర్పడిన తర్వాత యాదవ కురుమలను కోటీశ్వరులను చేస్తానని, కార్పొరేషన్ విలీన గ్రామాలకు గొర్రెలకు బదులు పాడి గేదలు ఇస్తామని, గొర్రెలకు షెడ్లు నిర్మిస్తామని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి ఆరు లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇస్తామని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి గొర్రెల యూనిట్లు అందజేస్తామని, గత ఎన్నికలలో పలు రకాల వాగ్దానాలు చేసి, ఏ ఒక్కటి నెరవేర్చక డీడీలు కట్టించుకుని గొర్రెలు ఇస్తామని మాయమాటలతో మోసం చేసిన కెసిఆర్ ని మళ్లీ నమ్మి మోసపోవద్దని పిలుపునిచ్చారు. ఈనెల 22న ఖమ్మం లో ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగే యాదవ కురుమ ఖమ్మం నియోజకవర్గం స్థాయి యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం కు కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ ఏరియాలో కొత్తగూడెంలో, పుట్టకోట, గ్రామాలలోయాదవ ప్రముఖుల సమావేశం జరిగింది. ఈ సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 70 లక్షల మంది యాదవులు కురుమలు ఉన్నారని, రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా బలపడితే ఎక్కడ ఏకమవుతారో ఎక్కడ తిరుగుబాటు చేస్తారో అనే భయం చేత అభివృద్ధి కాకుండా మీరు గొర్రెలు మాత్రమే కాయాలి, మేము అధికారంలో ఉంటాము అనే అహంభావంతో, నిరంకుశత్వం తో ఉన్న కేసీఆర్ మాయమాటలు నమ్మవద్దని మోసపోవద్దని తెలిపారు. యాదవ కురుమల తో పాటు బడుగు బలహీన వర్గాల వారికి సంక్షేమ పథకాలు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ని అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్డ నగేష్ మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు,



బమ్మిడి శ్రీనివాస్, సత్తి వెంకన్న, చెవుల శ్రీనివాస్ ముక్కిరి నగేష్, నూకల గోపి, సంతోష్ యాదవ్, వడ్డెపూడి మల్లేశ్వరరావు జంగాల నాగేశ్వరరావు, పల్లిపోయిన పుల్లారావు పగడాల సత్యనారాయణ రామన వెంకన్న, ఎర్రగడ్డ లక్ష్మయ్య, ఉపేందర్ యాదవ్, నాగరాజు యాదవ్ మెరుగుల తిరుపతిరావు, మరియు యాదవ సంఘం నాయకులు యాదవ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి శీనన్న గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం

**– పిండిప్రోలు గ్రామంలో కాంగ్రెస్ మేనిఫెస్టోని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు**

**తిరుమలాయపాలెం నవంబర్ 19 మనం న్యూస్** :ఈనెల 30న తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడుతుందని అదేవిధంగా పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విజయం కోసం తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో ప్రతి గడపగడపకు కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరిస్తూ శ్రీనివాస్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలేరు గడ్డ కాంగ్రెస్ అడ్డ అని గతంలో కూడా ఎంతో మంది ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ గుర్తు అస్తం మీద గెలిచి ఎన్నో పార్టీలు మారారని అన్నారు. అలాంటి వారికి పాలేరు ప్రజలు మళ్లీ గుణపాఠం చెప్తారని ప్రస్తుత అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరులో భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ఆయన అన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు ఇందిరమ్మ రాజ్యంతోనేనని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులకు తూర్పార్టు కాంగ్రెస్ పార్టీ కల్పిస్తుందని ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ 500 రూపాయలకు వంటగ్యాసు మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం పంట పెట్టుబడి సహాయంగా ఎకరానికి 15000 రూపాయలు కాంగ్రెస్ పార్టీ అందిస్తుందన్నారు ఆపదలో ఉన్న వ్యక్తికి ఆపద్బాంధవు డుగా సహాయం అందించే శీనన్న గెలుపు నల్లేరు మీద నడకే అని ఆయన అన్నారు. ఈ



కార్యక్రమంలో మండల కాంగ్రెస్ యూనియన్ నాయకులు చామకూరి శ్రీనివాస్ రావూరి యాకోబు రావు దొడ్డ గురవయ్య జాల నాగేశ్వరరావు రావిండ్ల సుధాకర్ రావిండ్ల సుందరయ్య చామకూరి నర్సయ్య టెంకటి నాగేశ్వరరావు మేకల సత్యనారాయణ గోగినపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# మరోసారి ఆశీర్వదించండి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

**మనం,సత్తుపల్లి నవంబర్ 19 :** సత్తుపల్లిలో గత పదిహేనేళ్లగా మీ అందరి అభిమానాలతో ప్రజాసేవలో కొనసాగుతున్న నన్ను మరోసారి ఆశీర్వదించి రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి గెలిపించాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విజ్ఞప్తి చేశారు, ముందు ఆదివారం సత్తుపల్లి పట్టణ పరిధిలోని 6 వార్డులో కౌన్సిలర్ నరుకుల్ల శ్రీనివాసరావు మమతా ఆధ్వర్యంలో సుమారు 20 కుటుంబాలు బి ఆర్ ఎస్ లో చేరగా వారికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కండవాకప్పి పార్టీలోకి ఆ ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు,అనంతరం వేంసూర్ రోడ్డునందు తాపీ వర్కర్స్ భవనం లో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత 15 ఏళ్లుగా సత్తుపల్లిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తాపీ వర్కర్స్ సౌకర్యార్థం 10 లక్షల రూపాయలతో భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని పలు అభివృద్ధి కార్యక్రమాలకు కొనసాగింపు దిశగా 30వ తారీకు జరుగు ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించి సత్తుపల్లి మరింత అభివృద్ధి చెందిందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు, ముఖ్యమంత్రి కెసిఆర్ ఆహ్వానం మేరకే బీఆర్ఎస్ పార్టీ లో చేరా మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని చేయవలందించిన నన్ను సత్తుపల్లి టికెట్టు ఆశించినప్పటికీ టికెట్ కేటాయించకపోగా కనీసం



పిలిచి మాట్లాడే సంస్కృతి కూడా కాంగ్రెస్ పార్టీలో లేకోకుండా పోయిందని సీనియర్లకి ప్రాధాన్య తేవకుండా కేవలం డబ్బు సంచులతో వచ్చిన వారికి టిక్కెట్ల కేటాయిస్తున్నారని అసలు సిసలైన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో లేరని కాంగ్రెస్ పార్టీ కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లిపోయిందని కార్పొరేట్ శక్తులే కాంగ్రెస్ పార్టీని శాసిస్తున్నాయని బీఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆహ్వానం మేరకే బీఆర్ఎస్ పార్టీలో చేరానని, సత్తుపల్లి అభివృద్ధికి మంచి నాయకుడు దీర్ఘకాలిక ప్రణాళికతో అభివృద్ధి పనులు చేసే మనిషి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గెలుపు కు మరోసారి అవకాశం ఇచ్చి సత్తుపల్లి అభివృద్ధికి అసలు సిసలైన కాంగ్రెస్ నాయకులు నా అభిమానులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు, ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్క్ రఫీ , బీఆర్ఎస్ నాయకులు కొండపల్లి రమేష్ రెడ్డి, పలువురు వార్డు కౌన్సిలర్లు ,బీఆర్ఎస్ నాయకులు తాపీ వర్కర్ల యూనియన్ నాయకులు సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు,..

# పొంగులేటి శీనన్న గెలుపే లక్ష్యంగా బుద్ధ వంశీకృష్ణ ప్రచారం

**– కాకరవాయి గ్రామంలో కాంగ్రెస్ మేనిఫెస్టోని ప్రచారం చేస్తున్న వంశీకృష్ణ**



**తిరుమలాయపాలెం నవంబర్ 19 మనం న్యూస్** :ఈనెల 30న తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడుతుందని అదేవిధంగా పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విజయం కోసం తిరుమలాయపాలెం వైఎస్ ఎంపీపీ బుద్ధ వంశీకృష్ణ కాకరవాయి గ్రామంలో ప్రతి గడపగడపకు కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరిస్తూ శ్రీనివాస్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలేరు గడ్డ కాంగ్రెస్ అడ్డ అని గతంలో కూడా ఎంతో మంది ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ గుర్తు అస్తం మీద గెలిచి ఎన్నో పార్టీలు మారారని అన్నారు. అలాంటి వారికి పాలేరు ప్రజలు మళ్లీ గుణపాఠం చెప్తారని ప్రస్తుత అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరులో భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ఆయన అన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు ఇందిరమ్మ రాజ్యంతోనేనని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులకు తూర్పార్టు కాంగ్రెస్ పార్టీ కల్పిస్తుందని ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ 500 రూపాయలకు వంటగ్యాసు మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం పంట పెట్టుబడి సహాయంగా ఎకరానికి 15000 రూపాయలు కాంగ్రెస్ పార్టీ అందిస్తుందన్నారు ఆపదలో ఉన్న వ్యక్తికి ఆపద్బాంధవు డుగా సహాయం అందించే శీనన్న గెలుపు నల్లేరు మీద నడకే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కట్టూరి శ్రీనివాస్ రెడ్డి గూడూరు పెందర్ మోరపాక నాగయ్య భూక్య శ్రీను విజయ్ బుకే వీరస్వామి పళ్ళ వెంకటరెడ్డి నరేష్ కొత్తపల్లి నాగయ్య గుండెబోయిన ముత్తయ్య చలిగట్టి రమేష్ కొత్తపల్లి రాకేష్ గోపయ్య కొత్తపల్లి గణేష్ కొత్తపల్లి రవి సురిగి రాములు దోనెపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

**తిరుమలాయపాలెం నవంబర్ 19 మనం న్యూస్**



రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని కాకరకాయ గ్రామానికి చెందిన నల్లగట్టు జశ్వంత్ 17 నల్లగట్టు చరణ్ 15 ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై ఖమ్మం వెళ్లి కాకరవాయి తిరిగి వెళుతుండగా మార్గమధ్యలో దమ్మాయిగూడెం సరస్వతి స్కూల్ సమీపంలో వరంగల్ వైపు నుండి ఖమ్మం వైపు వెళ్తున్న లారీ అతివేగంగా వచ్చి ద్విచక్రహాన్ని ఢీకొట్టడంతో అక్కడికక్కడే యువకులు మృతి చెందారు సమాచారం తెలుసుకున్న తిరుమలాయపాలెం పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ వరాల శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చిన్నప్పటి నుండి ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకున్న యువకులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొస్తారు అన్న సమయంలో ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఇరు కుటుంబాలతో పాటు కాకరవాయి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# విద్య వైద్యం ప్రజల చెంతకు చేరాలంటే అసెంబ్లీలో ప్రశ్నించే గోంతులు ఉండాలి

### వైరా నుంచి సిపిఎం అభ్యర్థి భూక్యా వీరభద్రం కు ఓట్లు వేసి గెలిపించాలి

### బోడేపూడి వైద్య శిబిరం సభలో ప్రముఖ వైద్యులు చీకటి భారవి ,సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు

**వైరా, నవంబర్ 19(మనం న్యూస్ ):-** విద్య వైద్యం ప్రజల చెంతకు చేరాలంటే అసెంబ్లీలో ప్రశ్నించే గోంతులు ఉండాలి అని ప్రముఖ వైద్యులు చీకటి భారవి బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ప్రతినెల మూడో ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో జరిగే వైద్య శిబిరం సందర్భంగా డాక్టర్ భారవి, బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం నాణ్యమైన విద్య వైద్యం ప్రజల కు అందించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ప్రపంచీకరణ, ప్రవైటీకరణ యుగం లో కార్పొరేట్ సంస్థలు గుత్తాఆధిపత్యం విద్య వైద్యం పై కనబడుతుంది అని తెలిపారు. వైరా అసెంబ్లీ నుంచి సిపిఎం అభ్యర్థి భూక్యా వీరభద్రం కు ఓట్లు వేసి గెలిపించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా సిపిఎం అభ్యర్థి భూక్యా వీరభద్రం డాక్టర్ జట్ల రంగారావు పిల్లలు మర్రి సుబ్బారావు, సుంకర సుధాకర్ , మాజీ ఎంపిపి బొంతు సమత , యనమద్ది రామకృష్ణ,గుడిమెట్ల రజిత,మాదినేని గుడిమెట్ల మోహన్ రావు మల్లెంపాటి ప్రసాద్, శీలం నారాయణ రెడ్డి,పాసుంగులపాటి చలపతిరావు,అనుమోలు రామారావు, ఉదయ్, కంభంపాటి సత్యనారాయణ, పూనాటి సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్



**వైరా,నవంబర్ 19 (మనం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్లాల్ అన్నారు. ఖమ్మం జిల్లా వైరా బిఆర్ఎస్ అభ్యర్థి మదన్ లాల్ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు మదన్ లాల్ సమ క్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వైరా మండలం కొండకొడిమ గ్రామ సర్పంచ్ దొంతబోయిన శ్రీనివాసరావు,పలు కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గత వారం రోజుల క్రితం పొంగులేటి సమక్షంలో చేరిన సర్పంచ్ శ్రీనివాసరావు మరల సొంత గూటికి చేరిన సందర్భంగా పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల సంక్షేమ కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలోని ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ తోనే నిరంతర విద్యుత్

- బిఆర్ఎస్ లో 30 కుటుంబాలు చేరిక
- అభివృద్ధి చేస్తా.. ఆశీర్వదించండి!
- వైరా అభ్యర్థి బానోత్ మదన్ లాల్

**ఏన్కూరు, నవంబర్ 19(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతోనే నిరంతరాయంగా విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని, తెలంగాణ ఏర్పడిన తర్వాత నిరంతరాయంగా విద్యుత్ అందించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని వైరా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఏన్కూరు మండలంలోని టిఎల్ పేట, ఇందిరానగర్, అంబేద్కర్ నగర్, కేసుపల్లి, లచ్చగూడెం, శ్రీరామగిరి, ఆరికాయలపాడు, కోదండరామపురం, బిఆర్ పురం, పీకే బంజర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున హారతులతో మదన్ లాల్ కు స్వాగతం పలికారు. కేసుపల్లి గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి వైపు ఇతర రాష్ట్రాలు చూస్తున్నాయని, తెలంగాణ ఏర్పడక ముందు ఏ విధంగా అభివృద్ధి జరిగింది, తెలంగాణ ఏర్పడిన తర్వాత అభివృద్ధి ఏ విధంగా ఉందో ఒకసారి ఆలోచించాలన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే మదన్ లాల్ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే ఈ నియోజకవర్గానికి మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. అనంతరం పలు గ్రామాల్లో భాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి రైతు సంతోషంగా వ్యవసాయం ఒక పండగలు చేయాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచిత విద్యుత్తును ప్రవేశపెట్టి వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా 24 గంటలు విద్యుత్ అందించి వ్యవసాయాన్ని పండగ చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. కేసీఆర్ కు మూడోసారి ఓటు వేసి ముఖ్యమంత్రిగా చేసుకుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి ప్రజలను మభ్యపెట్టే హామీలు ఇస్తున్న వారి మాయమాటలు నమ్మి మోసపోకండని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరల ఏర్పాటు చేసేందుకు దీవించండని కోరారు. వైరా నియోజకవర్గంలో అభివృద్ధిలో భాగస్వామి అయ్యేందుకు, మీకు సేవ చేసేందుకు కారు గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బాదావత్ బుజ్జి, జిల్లా దిశ కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్లు ఇంజం పుల్లయ్య, కొనకంచి వెంకటేశ్వర్లు, సర్పంచులు భూక్య శివ, వినోద్, ఉప సర్పంచులు నామ వెంకయ్య, వేముల రమేష్, జిల్లా నాయకులు మల్లెంపాటి మాధవరావు, నాయకులు యండ్రాతి మోహన్ రావు, భూక్య బాలాజీ, మాదినేని అశోక్, పొన్నం హరికృష్ణ, ఏరువ నవీన్, ముదిగొండ నాగేశ్వరరావు, పఠాన్ జలాల్ ఖాన్, పిల్లలమరి రాంబాబు, పూర్ణకంటి నాగరాజు, అజ్మీర రైలు, నజీర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



**బీఆర్ఎస్ లో 40 కుటుంబాలు చేరిక**

శ్రీరామగిరి గ్రామంలో పలు పార్టీలకు చెందిన 30 కుటుంబాలు బాణోత్ మదన్ లాల్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ వారికి బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## పెనుబల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ కి షాక్



**సత్తుపల్లి టౌన్, నవంబర్ 19 ( మనం న్యూస్ ) :** పెనుబల్లి లో కాంగ్రెస్ పార్టీ కి భారీ షాక్ తగిలింది. పెనుబల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 50 మంది యువకులు సత్తుపల్లి నియోజకవర్గ బి. ఆర్. ఎస్. పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ ఆధ్వర్యంలో బి. ఆర్. ఎస్. పార్టీ లో జాయిన్ కావడం జరిగింది.

ఈ సందర్భంగా కొండూరు సుధాకర్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ బి. ఆర్. ఎస్. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత సండ్ర వెంకట వీరయ్య గ గెలుపు కోసం శ్రమించాలని సూచించారు.

# కాంగ్రెస్ని గెలిపించండి బీఆర్ఎస్ ను తరిమికొట్టండి

**అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతాం**

**ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు మేలు జరుగుతుంది**

**కూసుమంచి మండలంలో ఎన్నికల ప్రచార సభలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**కూసుమంచి నవంబర్ 19 మనం న్యూస్** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారం విస్తృతంగా జరిగింది, నాయకునిగూడెం, ఈశ్వర మాదారం, రాజుపేట, ఈశ్వరం మాదారం, తండాలు రాజుపేట బజార్, సీతిలి తండా, మంగలి తండా ,మంగలి తండా , బికారి తండా, భగత్ వీడు ,భగత్ వీడు తండా ,తదితర గ్రామాల్లో జరిగింది, ఈ సందర్భంగా జరిగిన సభలలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగిలేని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఈనాడు ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలని ప్రభుత్వము వచ్చిన మొదటి సంవత్సరంలోనే ఇవ్వడం , జరుగుతుంది . రేపు ఇందిరమ్మ రాజ్యము వచ్చిన తర్వాత సన్న బియ్యం మీకు ఇవ్వటంజరుగుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతి గ్రామములో వందలాది ఇందిరమ్మ ఇల్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది, ఇళ్ల స్థలముతో పాటుగా ,ఐదు లక్షల రూపా

య ౕ ౦ ల త ో

కావలసినన్ని డబల్ బెడ్రూమ్ ఇల్లు కట్టించే కార్యక్రమాన్ని రేపు ఇందరన్న రాజ్యంలో చూసుకోబోతున్నాం , అంతే కాదు పెన్షన్లు వీటితో పాటుగా ఏదైతే ఆనాడు, రావలసిన నిధులన్నీ మొదటి సంవత్సరంలోనే మీకు ఇప్పించే కార్యక్రమాన్ని నేను చేస్తానని కూడా అభివృద్ధిని చేస్తానని కూడా మీకు ఈ వేదిక నుంచి హామీ ఇస్తున్నాను, ఇక్కడ నా యాదవ సోదరులు ఉన్నారు సంవత్సరాల క్రితం 43 వేల రూపాయలు డిడి కట్టారు , రెండు సంవత్సరాల నుంచి డబ్బంతా ఆ కేసీఆర్ కింద పెట్టుకొని గొర్రెలను ఇవ్వలేదు , నాలుగు నుంచి ఆరు రూపాయల వడ్డీకి తెచ్చి ఆ డీడీలు కట్టారు, ఒకటే చెబుతున్నాఒకటే చెబుతున్నా మీరు భయపడాల్సిన పనిలేదు ,మీ దీవెనలతో ప్రభుత్వం వస్తుంది, ప్రభుత్వం వచ్చిన మూడు నెలల లోపులోనే ఇదే బొడ్రాయి సెంటర్లో మీకు రావలసిన గొర్రెలు అన్నిటిని ఇప్పించే బాధ్యత నాది , ఎన్నికల్లో ఏదైతే నన్ను ఓడించాలని చూస్తున్నాడఈ కార్యక్రమంలో ర్యాల వెంకటరెడ్డి, సత్యనారాయణరెడ్డి ,లాడెన్ ,సూర్యనారాయణ రెడ్డి ,కొండ సైదులు , భగత్ వీడు సర్పంచి రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, జూకురి గోపాలరావు , మంతెన శ్రీనివాసరావు, దామల పాపారావు ,కొండ మైపాల్, మాదాసు ఉపేందర్, హఫీజుద్దీన్, బానోతు వినోద, కందుల వెంకన్న, వైయస్ షర్మిల పార్టీ నాయకులు , ఓయూ జేఏసీ నాయకులు ,సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మధిర లో జరిగే కెసిఆర్ గారి ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

### నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల నుండి వేలాదిగా గులాబీ సైనికులు మధిరకు తరలి రావాలి

**మధిర :** బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే అభ్యర్థి, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పిలుపు



రేపుఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మధిర రానున్నారని పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు తెలిపారు. రేపుఅనగా మంగళవారం నాడు ఉదయం 11:00 గంటలకు ఆత్కూరు క్రాస్ రోడ్డు వద్ద గల సభ ప్రాంగణంలో జరిగే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ ప్రజా ఆశీర్వాద సభలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల నుండి గులాబీ శ్రేణులు వేలాదిగా తరలివచ్చి పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది బహుజన రాజ్యాధికారం

-రోడ్డు షో లో పాల్గొన్న ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్
- హెలికాప్టర్ లో హైదరాబాద్ టూ వైరా
-ఘన స్వాగతం పలికిన బీఎస్పీ అభ్యర్థులు
- అధికారంలో వచ్చాక రెండు లక్షలఉద్యోగాలు
- మహిళలకు ఉచిత వాషింగ్ మెషిన్స్
వైరా ప్రచారం లో బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్





**వైరా, నవంబర్ 19(మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బహుజనుల రాజ్యాధికారం రావడం ఖాయమని బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో బీఎస్పీ అభ్యర్థి బానోత్ రాంబాబు నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం రోడ్ షోలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదివారం పాల్గొని ప్రచారం చేపట్టారు.

హెలికాప్టర్లో హైదరాబాదు నుంచి వైరాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా హేలిప్యాడ్ వద్ద ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు బీఎస్పీ నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఎస్పి అభ్యర్థులు జిల్లా నాయకులు ఘన స్వాగతం పలికారు. రోడ్ షోలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్పీ అభ్యర్థి బానోతు రాంబాబు నాయక్ అభివాదం చేస్తూ ప్రదర్శన చేపట్టారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది బహుజనుల రాజ్యాధికారం అని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామనీ తెలిపారు.

మహిళలకు సంక్షేమ పథకాలు ఉద్యోగ అవకాశాలు అమలు చేస్తాం మనీ, మహిళలందరికీ ఉచితంగా వాషింగ్ మిషన్లు ఇస్తా మనీ అన్నారు. అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు డబ్బులు విరజిమ్ముతారం ఓటుకు పదివేల రాపాయలం గిఫ్టులు అందజేస్తారు అది ప్రజల డబ్బులే

డబ్బులు తీసుకోండి ఓటు బహుజనుల దైవమైన ఏనుగు గుర్తుకు ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులు గిరిజన నేతలు సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పట్టా ఇవ్వకుండా ప్రజలను గిరిజనులను మోసం చేశారని అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలకు తగిన బుద్ధి చెప్పా లని పిలుపునిచ్చారు.

బహుజనుల జోలికి వస్తే ఎదుర్కొనే దమ్ము ధైర్యం మాకే ఉందని ఇప్పుడు గాలి మోటారులో వచ్చా మా అభ్యర్థులు అందరిని గెలిపిస్తే గాలి మోటార్ లోనే తిప్పుతా అని మాటల వర్షం కురిపించారు. మా వెనక జన బలం ఉంది/ అధికార పార్టీ వెనక ధన బలం ఉందని అన్నారు. ప్రతి బహుజనలు కాన్సిరాం మాయావతి లాగా పనిచేసి బహుజనుల సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు ఇచ్చింది కాంగ్రెస్

- ఆ భూములకు వెళ్లకుండా అడ్డుకున్న కేసీఆర్
- ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు వచ్చింది
- సేవ చేసే అవకాశం కల్పించండి
- రాందాస్ నాయక్





**కారేపల్లి, నవంబర్ 19 (మనం న్యూస్) :** పోడు భూములలో వ్యవసాయం చేసుకుంటున్న రైతుల బాధలు చూసి కాంగ్రెస్ ప్రభుత్వం హక్కులు కల్పిస్తే, హక్కు పత్రాలు ఉన్న ఆ భూములలోకి వెళ్లకుండా కేసీఆర్ ప్రభుత్వం అడ్డుకుందని, ప్రజల హక్కులు ప్రజలకు తిరిగి రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావడం అనివార్యమని వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కారేపల్లి మండల పరిధిలోని పాటిమీద గుంపు, బాజుమల్లయిగూడేం, చీమలపాడు, తవిసి బోడు, రేలకాయలపల్లి, జైత్రం తండా, లక్ష్మీపురం, ఈట్యా తండా, మూడ్ తండా, రంగురాళ్లబోడు, ఫైల్ తండా, బోటి తండా, నానునగర్ తండా, స్టేషన్ చీమలపాడు, మోట్లగూడెం, పంతులు నాయక్ తండ, టేకులగూడెం, తోడితల గూడెం, శాంతినగర్ గ్రామాలలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో స్వచ్ఛందంగా మహిళలు యువకులు నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాందాస్ నాయక్ కు మంగళ హారతులతో సాంప్రదాయాన్ని నృత్యాలతో ఘన స్వాగతం పలుకారు. ఈ సందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ పదేళ్ల ప్రజా వ్యతిరేక టిఆర్ఎస్ పాలనపై ప్రజలలో తిరుగుబాటు వచ్చిందని ఆ తిరుగుబాటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో ప్రజల హక్కులని హరించబడ్డాయని పట్టాలు కలిగిన సొంత పోడు భూములలో సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొంది అన్నారు. ఏ గ్రామం చూసిన ఇందిరమ్మ ఇల్లు కనిపిస్తుంది కానీ కెసిఆర్ చెప్పిన డబుల్ బెడ్ రూమ్ దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలతో ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోని అర్హుడైన ప్రతి పోడు రైతుకి పట్టాలిచ్చామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజన నేతలకు పోడు పట్టాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని తేల్చి చెప్పారు. ఓట్ల కోసం వస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి మదన్లాల్ కు ప్రజలు అవకాశం ఇస్తే నిరుపేదలకు ఒక్క ఇల్లు, ఐటీడీఏ నుండి ఒక బోరు కూడా ప్రజలకు అందలేదని మదన్ లాల్ పై ధ్వజమెత్తారు. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈసారి హస్తం గుర్తుకు ఓటు వేసి మీ అందరికీ సేవ అందించే అవకాశం కల్పించాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఎస్సీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మేదరి ప్రతాప్, వాంకుడోత్ గోపాల్ నాయక్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు, ఇమ్మడి తిరుపతిరావు, సురేందర్ మనియర్, గూగులోత్ శ్రీనునాయక్, సొసైటీ డైరెక్టర్ భానోత్ హిరాలాల్, దారావత్ వినోద్, బానోత్ దేవుల నాయక్, భాగం నాగేశ్వరరావు, కోటి అప్పారావు, బానోతు రామ్మూర్తి నాయక్, తోటకూరి రాంబాబు, ధారావత్ భద్రు నాయక్, షేక్ అప్సర్, నాగేశ్వరరావు, గణపారపు లక్ష్మీనారాయణ, కాప చంద్రశేఖర్, తాళ్లపాక నాగేశ్వరరావు, నాగులునాయక్, బండారి వీర మల్లయ్య, చందర్, మండేపూడి సత్యనారాయణ, ఓం ప్రకాష్ బూబ్, మజీద్ పాష, సైదులు, టిడిపి నాయకులు వెంకన్న, గుగులోత్ నాగవేణి, గుర్రం కిట్టు, నాయకులు వెంకన్న, సిపిఐ మండల కార్యదర్శి బోళ్ళ రామస్వామి, ఉంగరాల సుధాకర్, చెరుకూరి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనన్న గెలుపుకై జల్లేపల్లి గ్రామంలో విస్తృత ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



**తిరుమలాయపాలెం నవంబర్ 19 మనం న్యూస్ :** పాలేరు నియోజవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని అఖండ విజయం చేకూర్చాలని ఆదివారం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పోట్ల కిరణ్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు గెలిచిన వెంటనే తక్షణమే అమలు చేయడం ఖాయమని ఆయన అన్నారు ఇవే కాకుండా మేనిఫెస్టో ప్రవహించిన సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముందుంటామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బనోత్ వెంకన్న మాజీ ఎంపిటిసి రేఖ ముత్తయ్య దండ్యాల లక్ష్మణరావు తేజ వత్ ఉపేందర్ చిప్పడపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## రాజుపేటలో 30 కుటుంబాలు కాంగ్రెస్లో చేరిక





**కూసుమంచి, నవంబర్ 19 ( మనం న్యూస్ ) :**
కూసుమంచి మండలంరాజపేట గ్రామపంచాయతీ నందు కుర్ర రమేష్ నాయక్ మరియు 30 కుటుంబ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడైన రేలా వెంకట్ రెడ్డి , సత్యనారాయణ రెడ్డి, మరియు లార్డెన్ , సబ్బులు నాగయ్య ,మరియు ధరావత్ హేమంత్, ఉదయ్ కుమార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పూరియా తండాలో బిఎస్పి కమిటీ ఏర్పాటు



**కూసుమంచి, నవంబర్ 19 ( మనం న్యూస్ ) :**పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో దుబ్బ తండ గ్రామంలో , ఉప్పల మంజుల కూసుమంచి మండల అధ్యక్షుడు దుంపల సాయి చరణ్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ వేయడం జరిగింది , అధ్యక్షుడు - వెంకన్న ఉపాధ్యక్షుడు- నరేష్ యూత్ అధ్యక్షుడు-రాజు తదితరులని ఎన్నుకోవడం జరిగింది, బహుజన నాయకులు తదితరులు పాల్గొన్నారు,కూసుమంచి మండల అధ్యక్షుడు దుంపల. సాయిచరణ్ ,తదితరులు పాల్గొని ప్రసంగించారు

## పురుగుమందు తాగి వ్యక్తి మృతి

**కారేపల్లి రూరల్, నవంబర్19 (మనం న్యూస్) :** పురుగుమందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని బోటి తండాలో ఆదివారం చోటుచేసుకుంది. కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు తెలిపిన వివరాల ప్రకారం బోటి తండాకు చెందిన గుగులోత్ సైదులు (27), చిన్నప్పటినుండి మతిస్థిమితం లేకుండా రోడ్లపై తిరుగుతుండేవాడు. తనకు మతిస్థిమితం సరిగా లేదని మనస్తాపం చెందిన సైదులు శనివారం పురుగుల మందు తాగి రోడ్డుపై పడి ఉండడంతో, గమనించిన స్థానికులు, 108 వాహనంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ సైదులు ఆదివారం ఉదయం మృతి చెందాడు. సైదులు మృతిపై మేనల్లుడు ధరంసోత్ రవి కుమార్ ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

# ప్రజా చట్టాలను తీసుకువచ్చిన ఘనత కమ్యూనిస్టు పార్టీలదే...

## – డబ్బు రాజకీయాలను ఓడించండి ... –జనాల కోసం పనిచేసే నాయకున్ని గెలిపించండి...

## – సిపిఎం పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం...



**కూసుమంచి, నవంబర్ 19 ( మనం న్యూస్ ) :** కేంద్ర రాష్ట్రాలలో ఏ ప్రభుత్వాలు ఏర్పడిన ఆ ప్రభుత్వాల మెడలు వంచి ప్రజలకు ఉపయోగపడే చట్టాలను చట్టసభల్లో అమలు చేయించి ప్రజలకు అందించిన ఘనత సిపిఎం పార్టీదనని సిపిఎం పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఆదివారం మండలంలోని నేలపట్ల ,అగ్రహారం, మునిగేపల్లి, గోపాల్ రావు పేట,జీళ్ళచెరువు, కేశవాపురం, చేగొమ్మ, గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆనాడు కేంద్రంలో యుపిఏ 1 సర్కార్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఉపయోగపడే ఉపాధి హామీ చట్టాన్ని, సమాచార హక్కు చట్టాన్ని, చట్టసభలో ప్రభుత్వాలు మెడలు వంచి ఆమోదింప చేసిన చరిత్ర ఘనత కమ్యూనిస్టు పార్టీలదే, ముఖ్యంగా సిపిఎం పార్టీదినని అన్నారు. రాష్ట్రంలో ఆనాటి ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై పోరాడి గిరిజనులలకు, అడవి బిడ్డలకు పోటు భూము హక్కుపత్రాలను, అడవి బిడ్డలకు అందజేయించిన ఘనత సిపిఎం పార్టీ దేనిని, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేసింది అంటే ఆరోజు కెవిపిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సైకిల్ యాత్ర ఫలితమేనని, ఆరోజు దళిత వాడలు అభివృద్ధి కోసం నేను ఒక 50 మంది యువకులతోనే రాష్ట్ర వ్యాప్తంగా సైకిల్ యాత్ర చేశారని, ఆయాత్ర ఫలితంగానే నేడు?? రాష్ట్రంలో ఎస్సి సబ్ ప్లాన్ అమలు ఉందని, ఆనాడు ప్రభుత్వాలు ఆ చట్టాన్ని తీసుకువచ్చాయని నేడు ఆ ఫలితంగానే, ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేయడంతో ఈ రోజు ప్రతి ఎస్సీ కాలనీలలో ఈరోజు గ్రామాల్లో సిసి రోడ్లు, వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగిందంటే అది కమ్యూనిస్టు పార్టీ కెవిపిఎస్ ఆధ్వర్యంలో చేపట్టినటువంటి సైకిల్ యాత్ర ఫలితమేనని ఆయన గుర్తు చేశారు. అలాగే ఈరోజు గోదావరి జలాలను పాలేరు జలాశయంలో మేము సీతారామతో కలుపుతామని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం ఆనాడు నేను చేసినటువంటి దుమ్ముగూడెం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం నేను చేసినటువంటి పాదయాత్ర ఫలితమేనని తమ్మినేని వీరభద్రం అన్నారు.

**డబ్బు రాజకీయాలను ఓడించండి... జననాయకుని గెలిపించండి...**

నేడు పాలేరు నియోజకవర్గంలో పోటీ చేస్తున్నటువంటి నాయకుల చరిత్ర చూసి ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, డబ్బు సంచులతో వేలకోట్ల కాంట్రాక్టు, పనులు చేస్తూ అందులో అవినీతికి పాటుపడుతూ, సంపాదించిన అక్రమ సంపాన్నతో ప్రజలను అంగడి సరుకులకు లా కొనుగోలు చేసి ఓట్లు వేపిచ్చుకుందామని వారు భావిస్తున్నారని, అలాంటి డబ్బు రాజకీయాలు బి ఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించాలని, డబ్బు సంచులు పట్టుకొని ఏ పార్టీ అధికారంలోకొస్తే ఆ పార్టీలోకి,తనకు పార్టీ టికెట్ ఇవ్వకపోతే, వేరే పార్టీ లోకి వెళ్లడం, ఇలా రాజకీయాలలో ఊసరవెల్లిగా రంగులు మారుతున్న నాయకులను ప్రజలు తిరస్కరించాలని, జన సమస్యల కోసం, ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ప్రజాసంఘాల సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల మధ్యలో ఉన్నటువంటి కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ అభ్యర్థి అభ్యర్థి నైనా నన్ను ప్రజలు ఆదరించి, ఆలోచించి ఓటు వేసి గెలిపించాలని తమ్మినేని వీరభద్రం కోరారు.

ప్రజా గొంతుకను అసెంబ్లీకి పంపండి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతున్న సుదర్శన్...

ప్రజల సమస్యలపై నిత్యం పోరాటాలు, చేస్తూ ప్రజల హక్కులు సాధించడంలో, పోలీస్ తూటాలను లెక్కచేయకుండా, ప్రజల కోసం పనిచేసే నాయకులను,ప్రజల సమస్యలపై అవగాహన ఉన్న నాయకులను అసెంబ్లీకి పంపాలని, అలా ప్రజా సమస్యలపై తన గొంతుకనే ప్రజా సమస్యలను అసెంబ్లీ ఎన్నికల్లో తన గొంతుకనే ప్రజా సమస్యల పరిష్కారం ఉపయోగించి, అసెంబ్లీలో ప్రజా వాణి నీ వినిపించే దమ్ము ధైర్యం, ప్రజల మనిషి తమ్మినేని వీరభద్రం ఆయన్ని ప్రజలు గెలిపించుకోవాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. మండలంలోని నేలపట్ల గ్రామంలో తమ్మినేని వీరభద్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పాల్గొని ప్రసంగించారు.

# పాలేరు నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పిండిప్రోల్లో బి ఆర్ఎస్ శ్రేణులకు విస్తృత ప్రచారం



**తిరుమలాయపాలెం, నవంబర్ 19 ( మనం న్యూస్ ) :** తెలంగాణ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నవంబర్ ముప్పై తారీఖున జరగనున్న పోలింగ్ లో పాలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ పిండిప్రోలు గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నుండి ప్రజల జీవితాల్లో వెలుగులు వచ్చాయి. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా జీతాలను బీఆర్ఎస్ ప్రభుత్వం పెంచింది. ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేసింది. పాలేరు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలుచేసిన కందాల ఉపేందర్ రెడ్డి పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలతో పాటు తన సొంత ఖర్చులతో ఆపదలో ఉన్న పేద ప్రజలందరికీ ఆపద్బాంధవుడుగా ఉన్నటువంటి కందాల ఉపేందర్ రెడ్డిని అఖండ విజయంతో చేకూర్చాలని టిఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్ గ్రామ శాఖ కార్యదర్శి ప సలాది ముత్తయ్య మండల సోషల్ మీడియా అధ్యక్షులు దూదిమెట్ల శ్రీనివాస్ యూత్ అధ్యక్షులు చామకూరి శరత్ నాతి సత్యనారాయణ చామకూర వెంకట్ పులుగుజ్జు మహేష్ రమన బోయిన లింగస్వామి కిన్నెర రమేష్ ఆరే వీరన్న ఐతన బోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# గత పదిహేనేండ్లుగా సత్తుపల్లిని అభివృద్ధి పథంలో నడిపించా



**సత్తుపల్లి టౌన్, నవంబర్ 19 ( మనం న్యూస్ ) :** సత్తుపల్లిలో వంద పడకల ఆసుపత్రి...నూతన గ్రంథాలయం.. అంబేద్కర్ ఆడిటోరియల్ ను నిర్మించుకుంటున్నాము ముస్లీం సోదరులకు షాదీఖానాను ,క్రైస్తవ సోదరులకు క్రిస్టియన్ భవన్ ను నిర్మించుకుంటున్నాముసత్తుపల్లిలో క్రీడా ప్రాంగాణం కోసం మంత్రి కేటీఆర్ ను కోరిన, ఎన్నికల కోడ్ వల్ల అది వాయిదా పడింది గతంలో నాకంటే ముందు ఎమ్మెల్యేలుగా పని చేసేవాళ్లను కలవాలంటే అపాయింట్మెంట్లు అవసరం ఉండేది. కానీ నేనొచ్చాక నన్ను కలవడానికి ఎవరి అనుమతి అవసరంలేదుఇరవై నాలుగంటలు మీకు నేను అందుబాటులో ఉంటాను .సత్తుపల్లి ప్రజలకు నేనేంటో తెలుసు. నేను చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయండి. సోషల్ మీడియా లో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మొద్దు.నేను ఎప్పుడు కూడా నియోజకవర్గంలో పదవిని అడ్డుపెట్టుకుని కేసులు పెట్టలేదు..వేదింపులకు గురి చేయలేదు. మీరు ఓటేసే ముందు ఆలోచించండి..రాష్ట్ర భవిష్యత్తు.. నియోజకవర్గ భవిష్యత్తు గురించి ఆలోచించి ఓట్లు వేయండి కూరగాయలను కొనేముందు అన్ని బాగున్నాయా లేదా అని చూసి కొంటాం..అదే విధంగా ఎన్నికలప్పుడు మనకు ఎవరు అభివృద్ధి చేశారు..మన కష్టాల్లో ఎవరూ తోడు ఉంటారని ఆలోచించి ఓట్లేయండి
మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించండి
ఈ పది రోజులు నాకోసం ఆలోచించండి..వచ్చే ఐదేండ్లు మీకోసం మీసేవకుడిగా పని చేస్తాను.

# సండ్ర వెంకట వీరయ్య కి మద్దతుగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం



**సత్తుపల్లి టౌన్, నవంబర్ 19 ( మనం న్యూస్ ) :**
తెలంగాణ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నవంబర్ ముప్పై తారీఖున జరగనున్న పోలింగ్ లో సత్తుపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య కి మద్దతు తెలుపుతున్నట్లు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రకటించింది. తెలంగాణ వచ్చాక సర్కారు ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు వచ్చాయి. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా జీతాలను బీఆర్ఎస్ ప్రభుత్వం పెంచింది. ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేసింది. సత్తుపల్లి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలుచేసిన సండ్ర వెంకట వీరయ్య కే మా మద్దతు అని రిటైర్డ్ ఉద్యోగ సంఘం ప్రకటించింది.

# సండ్ర వెంకట వీరయ్య కే మా మద్దతు అంటున్న సత్తుపల్లి సింగరేణి ఉద్యోగులు



**సత్తుపల్లి టౌన్, నవంబర్ 19 ( మనం న్యూస్ ) :**
తెలంగాణ రాష్ట్రం వచ్చినాకే సింగరేణి కార్మికులు,ఉద్యోగుల,సిబ్బంది జీవితాల్లో వెలుగులు వచ్చాయి.ఉమ్మడి రాష్ట్రంలో సింగరేణిలో తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరిగింది. కానీ తెలంగాణ వచ్చాక ప్రతి ఒక్క సింగరేణి ఉద్యోగి, కార్మికుల, సిబ్బందికి న్యాయం జరిగింది. సింగరేణి లాభాలను ఉద్యోగులకు , సిబ్బంది, కార్మికులకు ఇవ్వడం చరిత్ర . ఇంతటి కార్యక్రమాలను అమలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ తరపున సత్తుపల్లి నుండి బరిలోకి దిగుతున్న సండ్ర వెంకట వీరయ్యకి ఓట్లేసి నాలుగోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తాం.. ఇంతకుముందు ఎమ్మెల్యేలను కలవాలంటే అపాయింట్మెంట్ తీసుకోని వెళ్లాలి.. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు ఎవరైన వెళ్లి కలసె అవకాశం ఇచ్చిన సండ్రవెంకట వీరయ్య కి సింగరేణి ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు.

# నాడు త్యాగాలు మావి ... నేడు భోగాలు మీవి

## తెలంగాణలో అనాధలుగా మిగిలిన ఉద్యమకారులు
## ఉద్యమకారులను అవమాన పరుస్తున్న బిఆర్ఎస్
## బిఆర్ఎస్ లో ఈమడలేకనే కాంగ్రెస్ లో చేరాము
## ఉద్యమకారుడు పటేల్ వెంకటేశ్వర్లు



**చర్ల నవంబర్ 19: (మనం న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన తమను బిఆర్ఎస్ నాయకులు అడుగడుగునా అవమానాలకు గురి చేస్తూ విస్మరిస్తున్నారని పదేళ్లుగా ఓపికతో ఉన్నప్పటికీ నాటి తెలంగాణ ఉద్యమ నేత ముఖ్యమంత్రి కెసిఆర్ వెంట దశాబ్ద కాలం ఉన్నప్పటికీ స్థానికంగా ఉన్న బిఆర్ఎస్ నేతల పోకడలతో విసుగు చెంది... ఈమడలేకనే కాంగ్రెస్ పార్టీలో చేరామని ఉద్యమకారులు పటేల్ వెంకటేశ్వర్లు అన్నారు.తమపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు అవాస్తమని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. ఆయన స్ఫూర్తితోనే భార్య బిడ్డలను వదిలేసి తిండి తిప్పలు లేక రాష్ట్ర సాధన కోసం పోలీసుల లాఠీ దెబ్బలు తిని ఉద్యమ సాధనలో తమ వంతు ఉద్యమాలు చేశామని ఆయన అన్నారు.అయినప్పటికీ ఏనాడు తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే నడిచామని కానీ కొంతమంది నాయకులు తమని విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పనిచేశారో ఒక్కసారి గుర్తు తెచ్చుకోమన్నారు. నేడు బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న కొంతమంది ముఖ్య నేతలు నాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనకుండా ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులను ప్రశ్నించే హక్కు లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గౌరవించామని చెప్పుకుంటున్న నాయకులు నాడు తెలంగాణ ఉద్యమకారుల వెంట మరి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఉద్యమకారులుగా ఉన్న మేము వివిధ పార్టీలలో చేరామనీది పచ్చి అబద్ధామని అన్నారు. ఉద్యమకారుల్లో ఒకళ్ళిద్దరూ పార్టీలు మారినంత మాత్రాన ఉద్యమకారులందరినీ అగౌరవపరిచే విధంగా మాట్లాడటం సబబు కాదని అన్నారు. నాడు ఉద్యమకారులు ఉద్యమం చేయకపోతే నేడు తెలంగాణ రాష్ట్రం సిద్ధించేదా అని గుర్తు చేశారు. నాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని నాయకులు ఈనాడు తెలంగాణ ఉద్యమకారుల గురించి మాట్లాడే అరత లేదని అన్నారు.నాడు తెలంగాణ ఉద్యమంలోని తొలి రోజులలో ఉద్యమ జెండా పట్టుకుని తిరుగుతున్న మమ్మలను చూసి కొంతమంది తెలంగాణ రాష్ట్ర వ్యతిరేకులు నవ్వినప్పటికీ మేము ఏమాత్రం జంకకుండా తెలంగాణ ఉద్యమ సాధన కోసం ఎండనక వాననక జెండా పట్టుకొని తిరిగామని కానీ స్వరాష్ట్రం సాధించిన తర్వాత ఉద్యమంలో పాల్గొనని నాయకులు నేడు ఉద్యమకారులను అవహేళనగా మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# ఫాసిస్టు వ్యతిరేక శక్తులను గెలిపించండి.

**గుండాల, నవంబర్ 19 (మనం న్యూస్):** సిపిఐ(ఎంఎల్ )ప్రజాపందా గుండాల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. సిపిఐ(ఎంఎల్) ప్రజాపందా గుండాల మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, పార్టీ జిల్లా నాయకులు ఈసం శంకర్, వాంకుడోత్ అజయ్ లు మాట్లాడుతూ... రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని, దాన్ని జతగాళ్ళుగా ఉన్న బిఆర్ఎస్, ఎంఐఎం లను ఓడించాలని ఓటర్లను సిపిఐ(ఎంఎల్) ప్రజాపందా కోరుతుందని అన్నారు. బిజెపి పార్టీ మతోన్మాదం, ఫాసిజం, దోపిడీ విధానంతో అవినీతికర, నిరంకుశత్వం అనుసరిస్తూ దేశాన్ని చీకటి యుగంలోకి తీసుకుపోతూ ,దేశాన్ని జైలుగా మారుస్తూ, దేశమంతటా మణిపూర్, గుజరాత్ లాంటి విద్వేషాలను, కారు చిచ్చులను రగిలిస్తూ ప్రజలను విడదీసి రక్తపుటేరులు పారిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే వారిపై ఉపా చట్టం పెట్టి నిర్బంధిస్తుందని అందుకే ఈ పార్టీని ఓడించాలని కోరుతున్నామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుండా, పోడు భూములన్నింటికీ పట్టాలు ఇవ్వకుండా, కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయకుండా, పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా, కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య, అందరికీ ఉచిత వైద్యం, సమగ్ర వ్యవసాయ కూలీ చట్టం అమలు చేయకుండా, ఉద్యోగులకు కనీస వేతన చట్టం అమలు చేయకుండా, సమ్మె హక్కు లాంటి ప్రజాస్వామిక ప్రక్రియలను గౌరవించకుండా తిరిగి ఎన్నికలలో మమ్మల్ని గెలిపించండని ప్రచారం



చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో సిపిఐ(ఎంఎల్) ప్రజా పందా మూడు స్థానాలలో పోటీ చేస్తుందని, సత్తుపల్లి (ఖమ్మం జిల్లా), సూర్యాపేట, అశ్వరావుపేట లలో తమ పార్టీ అభ్యర్థులను పోటీలో నిలిపిందని,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ గుమ్మడి అనురాధను బలపరుస్తున్నది. ఈ స్థానాలలో వీరిని గెలిపించాలని ఓటర్లను కోరారు. మిగిలిన స్థానాలలో బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎంల ఫాసిస్టు, నిరంకుశ, మతోన్మాద విధానాలను తిరస్కరిస్తూ వారిని ఓడించాలని, వారిని ఓడించగలిగే సమీప ప్రత్యర్థిని ఎంచుకోవాలని ,వారిని గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా నాయకులు యనగంటి గణేష్, కోడూరి జగన్, తెల్లం రాజు, సనప కుమార్, పూనెం మంగయ్య, కుంజ రమేష్, మోకాల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ లో చేరిన 50 కుటుంబాలు

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 19 (మనంప్రతినిధి) 50** కుటుంబాలు సిపిఐ పార్టీలో చేరిక. లక్ష్మీదేవి పల్లి మండలం లోని లాలు తండ గ్రామంలో 50 కుటుంబాలు సిపిఐ జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో చేరారు. బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలబడే కమ్యూనిస్టులతో మేముంటామంటూ గ్రామస్తులు అన్నారు. నాటినుండి నేటి వరకు నియోజకవర్గంలోని కమ్యూనిస్టు పార్టీకి రథసారథిగా ఉన్న కోనమనేని సాంబశివరావు ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కూనమనేని భరత్, మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, ఎంపీటీసీ గోవిందు, మాజీ ఎంపీటీసీ కళ్లెం సత్యనారాయణ, ఉపసర్పంచ్ మంగ్య, బిక్యా, సక్రు, ధర్మ, రవి, నెహ్రూ, సంగం రాము, వెంకట నరసయ్య, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## పాల్వంచ పెద్ద బంగారు జాల నుండి 30 కుటుంబాలు బా.ర.సా పార్టీలో జాయిన్ అయ్యారు.



**పాల్వంచ టౌన్, నవంబర్ 19 (మనం న్యూస్) :** ఎడవల్లి నవీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి వచ్చేది బి.ఆర్.ఎస్ , యే నని, కేసిఆర్ కు హ్యాట్రిక్ ను అందిచడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, దేశంలో ఎక్కడ లేనివిధంగా కెసిఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని,నియోజక వర్గంలో వనమా వెంకేశ్వరరావు గెలుపుకు కలిసి అందరం కృషి చేద్దాంమన్నారు. టూరిస్ట్ నాయకులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.స్థానిక నాయకులను ఎన్నుకుంటేనే మనకు అందుబాటులో ఉంటారని,అలాగే ఒడిపోతాము అని తెలిసి కూడా కొందరు వేరే వారి టికెట్ను లాక్కుంటారని అన్నారు.ఈ పదిరోజుల ప్రతిఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎడవల్లి సుశీల,భూక్యా చంద్రశేఖర్,చాంద్ పాషా, సూర్య కిరణ్,తాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కు స్వాగతం పలికిన రైతుబంధు జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరరావు

**దమ్మపేట, నవంబర్ 19 (మనం న్యూస్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామానికి చెందిన రైతుబంధు జిల్లా సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు అశ్వరావుపేట రోడ్డు షో కి విచ్చేసిన మంత్రి కేటీఆర్ కు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా రావు జోగేశ్వరరావు మాట్లాడుతూ కేటీఆర్ అశ్వరావుపేట నియోజకవర్గానికి రోడ్డు షో కి రావడం చాలా సంతోషదాయకమని ఆయన అన్నారు అలాగే ముఖ్యమంత్రి కేసీఆర్ సభతో టిఆర్ఎస్ కార్యకర్తలకు కొత్త జోష్ వచ్చిందని అలాగే కేటీఆర్ రోడ్ షో లో కూడా యువకులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు ఆయన అన్నారు అలాగే బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు మంచి మెజార్టీతో గెలవడం ఖాయమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ వెంకటరమణ టిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ఇల్లందు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ... కాంగ్రెస్ మద్దతు...



**ఇల్లందు నవంబర్ 19 (మనం న్యూస్)** ఇల్లందు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ఆదివారం ఇల్లందు నియోజకవర్గ నాయకులు ముద్రగడ వంశీ విడుదల చేసిన పత్రిక ప్రకటనలో వారు తెలిపిన వివరాల ప్రకారం ఇల్లందు కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి కోరం కనకయ్య కి కాంసెన్సీ వేజుగా పని చేస్తామని టిడిపినియోజకవర్గముద్రగడవంశీపేర్కొన్నారు.తెలుగుదేశంపార్టీపూర్తిమద్దతునిస్తుంది..అలానే కనకయ్య కి గెలుపు కోసం దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కసిగా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నారు ఈ సమావేశంలో ఇక్కడ ముద్రగడ వంశీ మాట్లాడుతూ... ఇల్లందు నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులతో సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ అత్యంత బలం ఉందని 2009లో టిడిపి అభ్యర్థి ఓకే అబ్బయ్య విజయం సాధించారు...ట్ ఆ తర్వాత 2014 లో బానోతు హరిప్రియ తెలుగుదేశం పార్టీ పై... చేసి స్వల్ప ఓట్లతోఓడిపోయారు... మరల 2018లో.. హరిప్రియ నాయక్ కాంగ్రెస్ అభ్యర్థిగా. తెలుగుదేశం మద్దతు తో విజయం సాధించారు.. తర్వాత అభివృద్ధి పేరుతోటి హరి ప్రియ నాయక్ పార్టీ మారారు హరిప్రియ నాయక్ ఇల్లందు నియోజకవర్గానికి అభివృద్ధి చేసింది ఏమీ లేదు.. ఏది ఏమైనా కాంగ్రెస్ అభ్యర్థి కోరాం కనకయ్యా గెలుపు కోసం..తెలుగుదేశం పార్టీ పూర్తిగా పనిచేస్తామని... తెలియ చేశారు.. సమావేశంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు...

## బీఎస్పీని గెలిపిస్తే శ్రీనివాస కాలనీ డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరిస్తాం

బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 19 (మనంప్రతినిధి)** పట్టణ ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారిన శ్రీనివాస కాలనీ డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరిస్తామని బహుజన్ సమాజ్ పార్టీ కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి అడ్వకేట్ యెర్రా కామేష్ హామీ ఇచ్చారు. ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి డంపింగ్ యార్డు ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం రోజురోజుకు కాలుష్యకోరల్లో చిక్కుకొని తల్లడిల్లుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.పట్టణంలో సేకరించిన చెత్త,వ్యర్థాలను నివాస గృహాల సమీపంలో తగలబెడుతున్నారని దీని ద్వారా వచ్చే కాలుష్యం ప్రజలకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.డంపింగ్ యార్డు ప్రభావం వల్ల చుట్టుపక్కల నివసించే ప్రజలు పొగతో రాత్రి వేళల్లో నిద్రించడం కష్టతరంగా మారిందని,వచ్చే పొగ ద్వారా చిన్న పిల్లలకు,వృద్ధులకు శ్వాసకోస సంబంధిత వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయని పేర్కొన్నారు.పాల్వంచ మున్సిపాలిటీలో పాలకపక్షం లేకపోవడం వల్ల అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఈనెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏనుగు గుర్తుపై ఓటు వేసి బీఎస్పీని గెలిపించాలని,గెలిచిన ఆరు నెలల్లో శ్రీనివాస కాలనీ డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించడంతో పాటు న్యాయపరమైన చిక్కులను ఛేదించి పాల్వంచ మున్సిపాలిటీ ఎన్నికలు జరిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జునరావు,కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు సాయి,కనకరాజు,రాజేందర్,చందన్ తదితరులు పాల్గొన్నారు.

## పైడి సాయి ఆధ్వర్యంలో కేటీఆర్ రోడ్ షోకు 1000 ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ

**దమ్మపేట, నవంబర్ 19 ( మనం న్యూస్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జడ్పిటిసి కుమారుడు యువ నాయకుడు పైడి సాయికుమార్ ఆధ్వర్యంలో అశ్వరావుపేట పట్టణంలోని కేటీఆర్ రోడ్ షోకు దమ్మపేట మండలం నుండి వెయ్యి ద్విచక్ర వాహనాలతో ర్యాలీ గా వెళ్లడం జరిగింది ఈ సందర్భంగా పైడి సాయికుమార్ మాట్లాడుతూ కేటీఆర్ రోడ్ షోకు యువకులు ఉత్సాహంగా ర్యాలీకి రావడం చాలా సంతోషంగా ఉందని ఇది బిఆర్ఎస్ ఎమ్మెల్యే మేచ్చా నాగేశ్వరరావుకు గెలుపుకు ఇది శుభ సూచకమని ఆయన అన్నారు అలాగే టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చానాగేశ్వరరావు 30 వేల మెజార్టీతో గెలవడం ఖాయమని ఆయన ది వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ ర్యాలీలో పాల్గొనడం జరిగింది




# పల్లె పల్లె నా ప్రచార హోరు..

### బిఆర్ఎస్ పాలనలోనే పండగలా వ్యవసాయం బిఆర్ఎస్ తోనే గిరిజనుల అభివృద్ధి..

### బిఆర్ఎస్ పాలనలో ఇంటింటికి సంక్షేమం, ఎన్నికల ప్రచారంలో రేగా కాంతారావు..





**కరకగూడెం నవంబర్ 19 (మనం న్యూస్) :** కరకగూడెం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో రఘునాథపాలెం, బర్లగూడెం, వెంకట్రాంపురం, నర్సంపేట కాలనీ, రేగళ్ల, మోతే, తాటి గూడెం, సీతారాంపురం, కరకగూడెం, కుర్నవల్లి,భట్టుపల్లి, కన్నయ్యగూడెం, గ్రామాలలో పాల్గొన్నారు, వారికి మహిళలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పనిచేసే ప్రభుత్వానికే ప్రజలు పట్టం కట్టాలని సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు, తెలంగాణ రాకముందు గ్రామాలు ఎట్లుండే ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలు ఆలోచించాలి అన్నారు ప్రతి ఇంటికి తాగునీటిని అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుంద అన్నారు, రైతుబంధు ద్వారా రైతులకు భరోసాను కల్పిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు, రైతు ఏ కారణం చేతనైనా మృతి చెందుతే రైతు బీమా కింద ఐదు లక్షల అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుంది అన్నారు, సీఎం కేసీఆర్ నాయకత్వంలో త్వరలో దళిత బంధు ను ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు, సీఎం కేసీఆర్ హయాంలోనే పేదల జీవితాలలో వెలుగులు నిండాయని ఆయన అన్నారు, సీఎం కేసీఆర్ ని దేశంలో రైతన్ననికి 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఆయన అన్నారు రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు కాలువలు చెరువులు చెక్ డ్యాములు ఆనకట్టలు చిన్న పెద్ద లిఫ్ట్ స్కీములను సీఎం కేసీఆర్ ఒకే గొడుగు కిందకి తెచ్చారని ఈ విప్లమాత్మక నిర్ణయంతో సాగునీటి రంగం ఒక చిత్రం పూర్తిగా మారింది అన్నారు, సీఎం కేసీఆర్ సారాధ్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం రైతులకు ఎకరానికి 10000 ఇస్తుండగా ఎన్నికల అనంతరం దాన్ని 16 వేలకు పెంచుతున్నట్లు తెలిపారు, అలాగే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం 2 లక్షలు , రూ.400కే గ్యాస్ సిలిండర్ సౌభాగ్య లక్ష్మి పథకం కింద పేద మహిళలకు 3000 దివ్యాంగులకు నెలకు 6 వేలు తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం కుటుంబానికి 5 లక్షల బీమా కల్పిస్తున్నట్లు వెల్లడించారు... ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, సీనియర్ నాయకులు, సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ జిల్లా జడ్జిగా భద్రాద్రి వాసికి పదోన్నతి

### – పదోన్నతి పొందిన మండా వెంకటేశ్వరరావుకు ఘన సత్కారం

### – సన్మాన సభలో పాల్గొన్న ప్రముఖ న్యాయమూర్తులు దేవరపల్లి నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు




**భద్రాచలం, నవంబర్ 19( మనం న్యూస్)** భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన వరంగల్ సీనియర్ సివిల్ జడ్జి మండా వెంకటేశ్వర రావును ఘనంగా సత్కరించారు. వరంగల్ సీనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తూ, పదోన్నతి పొందిన ఆయన హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో జిల్లా జడ్జిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ చైర్మన్ గా హైకోర్టు బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ న్యాయమూర్తి మండా వెంకటేశ్వరరావు భద్రాచలంలో పుట్టి పెరిగి, న్యాయవృత్తిని స్వీకరించి, ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ గా నియమితులై, అంచెలంచెలుగా ఎదుగుతూ సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొంది, న్యాయమూర్తిగా న్యాయ వ్యవస్థలో ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించారని కొనియాడారు. అతి పేద కుటుంబంలో జన్మించి, క్రమశిక్షణ, అకుంఠితదీక్షతో ముందుకు సాగుతూ పట్టువదలని విక్రమార్కుడిలా శ్రమించి, తన వృత్తిలో నిష్ణాతులుగా ప్రావీణ్యం పొంది, న్యాయమూర్తిగా నిష్కలమైన తీర్పులు వెలువరించి, కక్షిదారులు, అధికారుల మన్ననలు పొంది ఉన్నత స్థానానికి చేరుకున్నారని తెలిపారు. మండా వెంకటేశ్వరరావు తన మాతృమూర్తిని గురించి, ఆమె స్ఫూర్తితోనే నేడు ఈ స్థాయికి చేరుకున్నట్లు తెలిపారు. ఎదిగిన కొడుకు ప్రయోజకుడిగా మారి, పలువురి మన్ననలు పొందడం పట్ల వెంకటేశ్వరరావు మాతృమూర్తి ఆనందపరవశులయ్యారు. ఈ సందర్భంగా సత్కారగ్రహీత మండా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తాను చిన్నతనం నుంచి ఎన్నో కష్టాలు పడుతూ, అత్యంత పేదరికం అనుభవించి, చిన్న కూలీగా పనులు నిర్వహించి, అతి కష్టం అనుభవిస్తూ ప్రతి పనిలో తన లక్ష్యాన్ని మాత్రం మరచి పోలేదని, ఉన్నత శిఖరాలను చేరుకోవడమే అంతిమ లక్ష్యంగా ముందుకు సాగానని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపుల్ సివిల్ జడ్జి భువనగిరి దేవరపల్లి నాగేశ్వరరావు, భద్రాచలం బార్ ప్రెసిడెంట్ కోట దేవదానం, హైకోర్టు న్యాయవాది కృష్ణమాచారి, సీనియర్ న్యాయవాదులు కృష్ణకుమార్, పీవీ.రమణరావు, బార్ అసోసియేషన్ సభ్యులు కొలిచిన నవీన్, ముత్యాల కిషోర్, గుడపర్తి నాగరాజు, కొడాలి శ్రీనివాస్, అక్తర్, సల్మాన్ రాజ్, రాము, కృష్ణకుమారి, అరుణాశ్రీ , సంధ్య, అంజలి, సాధనపల్లి సతీష్, జగదీష్, పాల్గొన్నారు.

# రేగ గెలుపు నల్లేరు మీద నడకే

**ఆళ్లపల్లి నవంబర్ 19 (మనం న్యూస్)** గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయని, నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో ఏ ఎమ్మెల్యే చేయని తీరుగా రేగ కాంతారావు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గ్రామానికి, ప్రతి పల్లెకు, ప్రతి ఒక్కరికి అందేవిధంగా అహర్నిశలు కృషి చేసి చూపించారని, మిగతా ఎమ్మెల్యేల ల మాటలతో కాకుండా చేతలతో చేసి చూపించారని, అందుకని ఈ అసెంబ్లీ ఎన్నికలలో వారిని ప్రజలు అధిక మెజారిటీతో గెలిపించాలనే ఉత్సాహంతో ఉన్నారని ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, మండల అధ్యక్షుడు పాయం నర్సింహారావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం లో అనేక గ్రామాలకు రహదారి సరిగా లేక ,వగుల పై వంతెనలు లేక ఎన్నో సంవత్సరాలు ఇబ్బందులు పడుతూ గ్రామాలకు వగులపై హై లెవల్ వంతెనలు నిర్మించడం వారి కష్టాలను తొలగించడం ఒక్క రేగ కాంతారావు కు మాత్రమే సాధ్యమైందని అన్నారు.మండలం అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందంటే బిఆర్ఎస్ ప్రభుత్వాతోనే సాధ్యమైందనీ, ఇంకా మెరుగైన అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావడం వలన సాధ్యం అవుతుందని కవును ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే రేగ కాంతారావు గెలుపే ధ్యేయంగా ముందుకు సాగలి అని పిలుపునిచ్చారు.



## భద్రాద్రి రాముని తలుపులు....

# భద్రాచల ప్రజల మనస్సులు తాకటం మీ వల్ల కాదు

10 ఏండ్లు అధికారంలో ఉండి కన్నెత్తి భద్రాచలం వైపు చూడని, కేటీఆర్ కు ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టారు

పదేండ్లు అధికారంలో ఉన్నది మీరే కదా,మరి మీరు గేదెల,దున్నపోతుల చెప్పాలి.

మూడు పంచాయతీలను జీవో ను వీరయ్య వ్యతిరేకిస్తుండగానే, పంచాయతీ శాఖ మంత్రిగా ఉన్న నువ్వు జీవో ను అసెంబ్లీ సాక్షిగా ఆమోదింప చేశావు.

మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ



**భద్రాచలం, నవంబర్ 19( మనం న్యూస్)** భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్య నివాసంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ పదేండ్లు ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగిన కల్వకుంట్ల తారక రామారావు ఎట్టకేలకు భద్రాచల ప్రాంతానికి రాగలిగాడు. ప్రోగ్రాం షెడ్యూల్ ప్రకారం ఉదయం 11:30 కు భద్రాచలం కి రావాల్సిన దొర, కరెక్టుగా ఆ టయానికి వస్తే ఎక్కడ రాముల వారి దర్శనం చేసుకోవాల్సి వస్తుందని,రామయ్య గుడి తలుపులు మూసే ఒంటిగంట సమయానికి భద్రాచలనికి వచ్చిండు,అసలు రామయ్య దర్శనం అంటే కల్వకుంట్ల వారి కుటుంబానికి ఎందుకంత భయమో అర్థం కావటం లేదు అని ప్రశ్నించారు.ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయతీల విషయాన్ని గాలికి వదిలేసి, భద్రాచలం నియోజకవర్గానికి శాసనసభ్యునిగా ఉన్న పొదెం వీరయ్య వ్యతిరేకిస్తున్న సరే,ఉన్న ఒక్క పంచాయతీని మూడు పంచాయతీలు చేస్తూ అసెంబ్లీ సాక్షిగా జీవో ను ఆమోదింపజేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని అన్నారు. ఈరోజు భద్రాచలానికి వచ్చి మూడు పంచాయతీల జీవోతో మీకు ఏమి సంబంధం లేనట్టుగా, ఎమ్మెల్సీ తాత మధు రాసిచ్చినట్టుగా మాట్లాడి భద్రాచల ప్రజలను మోసం చేసి ఓట్లు కొల్లగొట్టాలని చూస్తున్నారు.భద్రాచల డంపింగ్ యార్డ్ నిర్మాణానికి ఎమ్మెల్యే అడ్డుపడ్డాడని అసత్యాలు మాట్లాడుతున్నారు,అసలు భద్రాచలంలో డంపింగ్ యార్డ్ ఎక్కడ ఉందో మంత్రి కేటీఆర్ కి గాని,ఎమ్మెల్సీ తాత మధుకు గాని తెలుసా అన్నారు.ఒకపక్క డంపింగ్ యార్డ్ పనులు జరుగుతూ ఉంటే, డంపింగ్ యార్డ్ పనులు ఎమ్మెల్యే అడ్డుకున్నాడు అనటం మీ అవివేకానికి నిదర్శనం అని విమర్శించారు.కల్వకుంట్ల వారి మాయ మాటలు భద్రాచలం ప్రజలు నమ్మటానికి సిద్ధంగా లేరటానికి ఈరోజు జరిగిన కేటీఆర్ రోడ్ షో నే నిదర్శనమని తెలిపారు..ఈరోజు భద్రాచలంలో నిర్వహించిన కేటీఆర్ రోడ్ షో ఫ్లాప్ అవ్వడమే, భద్రాచల నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య గెలుపు కోరుకుంటున్నారని చెప్పకనే చెప్పారు.ఈ పత్రికా సమావేశంలో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి,ఆడబాల వెంకటేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, నియోజకవర్గం అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్, టిడిపి నాయకులు కొడాలి శ్రీనివాస్,ఎస్కే అజీమ్, మాగాపూర్ రాజు,చెంచు సుబ్బారావు, కొలపడి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



**గుండాల, నవంబర్ 19 ( మనం న్యూస్):** పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరుతూ గుండాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కూటమి ఆదివారం విస్తృత ప్ర చారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్కు ఓటు వేసి రుణం తీర్చుకోవాలని తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టారని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఎన్నికల్లో కేసీఆర్ కు గుణపాఠం తెలపాలని ప్రజలను కోరారు. ఆరు గ్యారంటీ కార్డులను పంపిణీ చేస్తూ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడెం ముత్యమాచారి, సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య , ఎంపీటీసీ కల్తి కృష్ణారావు ,వాంకుడోత్ రమేష్, టీజేఎస్ మండల ప్రెసిడెంట్ గొల్లపల్లి రమేష్ ,సిపిఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, సిపిఐ నాయకులు గడ్డం శ్రీను, షాహేద్, రవి వర్మ , కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్, రాజేష్, దార అశోక్, ఇస్రా రు, వాజిద్ పాషా, మొకాళ్ళ శంకర్, చంద్రశేఖర్, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు రోడ్ షో లో పాల్గొన్న మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కేటీఆర్



**ఇల్లందు నవంబర్ 19 (మనం న్యూస్)** ఇల్లందు పట్టణ పరిధిలో ఆదివారం ఇల్లందు నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్ గెలుపును కాంక్షిస్తూ టిఆర్ఎస్ పార్టీ హరిప్రియ నాయక్ కారు గుర్తుకే ఓటు వేయాలని రోడ్ షోలో మున్సిపల్ శాఖ మంత్రి ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రజలకు పిలుపునిచ్చారు తొలుత భద్రాచలంలో రోడ్ షో ముగించుకుని హెలికాప్టర్ ద్వారా ఇల్లందు సింగరేణి 24 ఏరియా గ్రౌండ్లో హెలికాప్టర్ ల్యాండ్ చేసి ఇల్లందులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో రోడ్ షో లో పాల్గొన్నారు 24 ఏరియా గ్రౌండ్ నుంచి గోవింద్ సెంటర్ కొత్త బస్టాండ్ పాత బస్టాండ్ మీదుగా జగదంబా సెంటర్ కు చేరుకున్న తారక రామారావుకు ఘనమైన సన్మానం లభించింది టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, ఇల్లందు టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, తో పాటు బి ఆర్ ఎస్ పార్టీ వివిధ స్థాయి పార్టీ శ్రేణులు తోపాటు అశేష ప్రజానీకం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బి ఆర్ ఎస్ పనైపోయింది: పొదెం

-రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

-రెండో రోజు విజయవంతంగా ముగిసిన భారీ ర్యాలీ

-బిజెపిని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన 50 కుటుంబాలు



**చర్ల, నవంబర్ 19: (మనం న్యూస్ )** తెలంగాణ రాష్ట్రంలో గెలువబోయేది కాంగ్రెస్ పార్టీనేనని భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య అన్నారు. మండలంలో ఆదివారం రెండో రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. చర్ల సంతకు వచ్చే గిరిజనులని ఆప్యాయంగా పలకరించి వారి గ్రామాల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. అనంతరం పట్టణ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో 10కి 10 స్థానాలు కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందుతారని చెప్పారు. ఇందుకోసం కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రైతులు, యువకులు, దళితన్నలు, బడుగు, బలహీనవర్గాల ప్రలజలందరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.గత పది సంవత్సరాలుగా మనల్ని దోచుకొని సంపాదించిన సొమ్ముతో తిరిగి అధికారంలోకి వచ్చేందుకు అధికార పార్టీ కుట్ర పన్నుతుందన్నారు. డబ్బు, మద్యం పంచి మన ఓట్లు కొల్లగొట్టేందుకు పింక్ ముఠా ఊరూరా, వాడ వాడలా తిరుగుతోందని విమర్శించారు.సోయి మరిచి వాళ్ళ డబ్బు కట్టలకు, మందు బాటిల్లకు అమ్ముడుపోతే మన బతుకులు ఆగం చేస్తారని హెచ్చరించారు. దళిత బంధు పేరుతో దళితులనే దగా చేస్తున్న దగాకోర్లకు మీ ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. రైతు బంధు పేరుతో మిమ్మల్ని భ్రమ పెట్టి మీ పంటకు మద్దతు ధర ఇవ్వకుండా గత పది సంవత్సరాలుగా మిమ్మల్ని గోస పెడుతున్న ప్రభుత్వాన్ని తరిమికొట్టాలన్నారు. మన పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకుండా నరకయాతన చూపిస్తున్న ఈ పింక్ ముఠాను తరిమి కొట్టే సమయం ఆసన్నమైందని తెలిపారు.ఆదమరిచినామా జీవితాలు నాశనం చేసుకున్నట్టే అంటూ హెచ్చరించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా వాళ్ల చావులకు కారణం అవుతున్న దగాకోరులను తరిమేయండని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుస్తుంది..మీ కష్టాలు తీరుస్తుందంటూ హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం రావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చర్ల, చిన్న మెడిసి లేరు గ్రామాలకు చెందిన 50 కుటుంబాలు చర్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పొదెం వీరయ్య సమక్షంలో పార్టీ చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. చేరిన వారిలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సంత పూరి సురేష్, చర్ల మండల ఉపాధ్యక్షురాలు సోడి జానకి, మండల కార్యదర్శి ముజఫర్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ డైరెక్టర్ పరుచూరి రవికుమార్, మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, జడ్పీటిసి ఇర్పా శాంతా, ఎంపీటీసీ మడకం పద్మ, సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, జవ్వాది రవికుమార్, దేవ భక్తుని రామకృష్ణ ( ఆర్కే ),బండారు రామకృష్ణ, చీమకుర్తి వీరభద్రం, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరు వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ,కార్యదర్శి నూపా పోతయ్య,సర్పంచులు సోడి చలపతి, ఎలకం నరేంద్ర, విజయ్ నాయుడు, సుందరి సురేష్, బండి వేణు, బైరెడ్డి జగదీష్, తోటమల్ల వరప్రసాద్, ఆలం శివ, శీలం సాగర్ తదితరులు పాల్గొన్నారు.